

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 128 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

# మేం పార్టీ మారలేదండి




- బీఆర్ఎస్ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికర కాంగ్రెస్ పార్టీలో చేరారు
- సుప్రీం కోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేపై చర్యలకు గడువు విధించింది
- దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇటీవలే నోటీసులు జారీ చేశారు
- దీంతో పది మంది ఎమ్మెల్యేలు తాజాగా స్పీకర్ నోటీసులకు వివరాణ
- 8 మంది తాము పార్టీ మారలేదని వివరణ ఇవ్వడం ఇప్పుడు ఆశ్చరకరంగా

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం వివాదాస్పదమైంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో బీఆర్ఎస్ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికర కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనిపై బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎన్నిక రద్దు చేయాలని కోరింది. కోర్టు చర్య తీసుకోవాలని - మిగతా3లో



## న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తాం

- ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటాం.
- 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నాం: మంత్రి ఉత్తమ్
- ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వచ్చి సమీక్షిస్తారు.

హైదరాబాద్

ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. - మిగతా3లో



## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు

- మోదీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక విమర్శలు
- మణిపూర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరం
- ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్లారు.
- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారు.



## సొంతింటి కలను కాపాడేందుకు ‘ఫండ్’

- కేంద్రానికి సుప్రీం సూచన
- దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది
- ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉంది

# ఐజ్వాల్‌కు చారిత్రక దినం

- ఐజ్వాల్‌కు నేడు చారిత్రక దినం అని, రైల్వే మ్యాప్‌లో మిజోరాంలోని ఐజ్వాల్‌కు స్థానం దొరికింది
- ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశానిదే
- ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక కారిడార్‌లో మిజోరం కీలక పాత్ర పోషిస్తున్నది
- స్వాతంత్ర్య ఉద్యమం అయినా, జాతి నిర్మాణం అయినా, మిజోరాం ప్రజలు ఎల్లప్పుడూ సహకరించడంలో ముందున్నారు
- ప్రధాని మోదీ






ఫార్ములా ఈ-రేసు కేసులో

## కీలక పరిణామం

- ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ నివేదిక విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది
- మరో రెండు రోజుల్లో ఫైల్‌పై విజిలెన్స్ తుది నిర్ణయం తీసుకోనుంది
- అనంతరం, ప్రభుత్వానికి ఫార్ములా ఈ-రేసు కేసు తుది నివేదికను అందజేయనుంది

## గ్రూప్ 1 పోస్టుల వ్యవహారం.. అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సిగ్గుచేటు

- అభ్యర్థులను మంత్రులు, అధికారులు రూ.లక్షలు లంచం అడిగారు
- ఈ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు
- తప్పు దిద్దుకోకుండా అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సరికాదు
- 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు
- మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్

గ్రూప్ 1 పోస్టులకు రూ.లక్షలు లంచం తీసుకున్నట్లు ఆరోపణలున్నాయని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అభ్యర్థులను మంత్రులు, అధికారులు రూ.లక్షలు లంచం అడిగారన్నారు. ఈ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సిగ్గుచేటన్నారు. తప్పు దిద్దుకోకుండా - మిగతా3లో



## ఢిల్లీలో కలకలం.. తాజ్ ప్యాలెస్ హెూటల్‌కు బాంబు బెదిరింపు

- బెదిరింపు మెయిల్స్ గత రెండు రోజులుగా కలకలం
- ఢిల్లీ హైకోర్టుకు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్ చేశారు.
- పై రెండు ఘటనల్లో కూడా అవి ఆకతాయిలు చేసిన బెదిరింపు మెయిల్‌లు అని పోలీసుల విచారణలో తేలింది.

## రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమే

- హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు నోటీసులు పంపిస్తాం..
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రధాని మోదీని కలిశారు
- కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారు
- మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయింది




హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రధాని మోదీని కలిశారని వ్యాఖ్యనించారు. వాళ్ళు బీజేపీలో చేరినట్లు వాళ్లకు కూడా తాము నోటీసులు పంపిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు కలుస్తారని తెలిపారు. కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లా డుతున్నారని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసింది గాంధీ కుటుంబమని చెప్పారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమని విమర్శించారు. ఈ మేరకు ఆయన శనివారం - మిగతా3లో




## ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా అధికార పరిధిని అతిక్రమించడమే

- దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం
- దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు
- ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్యా

# ఐజ్వాల్‌కు చారిత్రక దినం

**ఢిల్లీ:** మిజోరాం లోని ఐజ్వాల్ లో తొమ్మిది వేల కోట్ల రూపాయలతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐజ్వాల్ కు నేడు చారిత్రక దినం అని, రైల్వే మ్యాప్‌లో మిజోరాంలోని ఐజ్వాల్ కు స్థానం దొరికిందన్నారు. ఈశాన్య రాష్ట్రాలు భారత గ్రోత్ ఇంజన్లు అని మోదీ అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక కారిడార్ లో మిజోరం కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశానిదేనని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ శనివారం ఉదయం ఐజ్వాల్ చేరుకున్నారు. అయితే భారీ వర్షం కారణంగా లెంగ్‌పుయ్ విమానాశ్రయం నుండి హెలికాప్టర్ ద్వారా ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌కు చేరుకోలేకపోయారు. తొలుత ప్రధాని మోదీ
సైరంగ్-ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతా-సైరాంగ్-కోల్‌కతా ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), గౌహతి-సైరాంగ్-గువహతి ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) మూడు రైళ్లకు ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు. వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని మోదీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమం అయినా, జాతి నిర్మాణం అయినా, మిజోరాం ప్రజలు ఎల్లప్పుడూ సహకరించడంలో ముందున్నారన్నారు. త్యాగం సేవ, ధైర్యం, కరుణ ఈ విలువలు మిజో సమాజానికి కేంద్రంగా నిలిచివున్నయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రోజు, మిజోరం భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ఇది దేశానికి.. ముఖ్యంగా మిజోరం ప్రజలకు ఒక చారిత్రాత్మక రోజు. నేటి నుండి, ఐజ్వాల్ భారతదేశ రైల్వే పటంలో ఉంటుంది. కొన్నేళ్ల క్రితం, ఐజ్వాల్ రైల్వే లైన్‌కు పునాది వేసే అవకాశం తనకు లభించిందని ఈ రోజు దానిని దేశ ప్రజలకు గర్వంగా అంకితం చేస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మా ఇంజనీర్ల నైపుణ్యాలు, మా కార్మికుల స్ఫూర్తి దీనిని సాధ్యం చేశాయని ప్రధాని వారిని కొనియాడారు. ఈ కొత్త రైలు నెట్‌వర్క్ ప్రారంభమైన తర్వాత, మిజోరాంలోని రైతులు, వ్యాపారులు దేశవ్యాప్తంగా మరిన్ని మార్కెట్‌లను చేరుకోగలవని, విద్య ఆరోగ్య సంరక్షణ కోసం మరిన్ని ఎంపికలను పొందగలరన్నారు. ఈ నూతన రైల్వే లైను పర్యాటకం, రవాణా, ఆతిథ్య రంగాలలో మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ఆయన అన్నారు.

**మణిపూర్ సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. కాంగ్రెస్ సెటైర్లు**

తెగల మధ్య ఘర్షణలు.. తదనంతరం చెలరేగిన హింసతో చీకట్లో ఉండిపోయిన మణిపూర్‌ని ఇప్పుడు శాంతి-అభివృద్ధి



అనే కొత్త ఉదయం తడుతోందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆ రాష్ట్రంలో శనివారం ఆయన పర్యటించారు. వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థానం చేసిన అనంతరం.. చురాచంద్‌పూర్ పీస్ గ్రౌండ్ వేదికగా మోదీ ప్రసంగించారు. మణిపూర్ ఆశల భూమి. గతంలో హింస అనే చీకటి ఈ అందమైన ప్రాంతాన్ని కమ్మేసింది. కానీ ఇప్పుడు నమ్మకం, శాంతి, అభివృద్ధి అనే కొత్త వేకువ రాబోతోంది. హింసతో ఎవరికీ లాభం ఉండదు. మీ పిల్లల భవిష్యత్తు కోసం శాంతిని ఎంచుకోండి. శాంతి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తించండి.. ఇవాళ ఇంఫాల్‌లో కొత్త విమానాశ్రయం, జిరిబాం-ఇంఫాల్ రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు, మహిళా హాస్టళ్లు, ఐటీ పార్కులు వంటి వేల కోట్ల రూపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాం. మణిపూర్‌లో 60,000 పక్కా ఇళ్లు నిర్మించాం. 3.5 లక్షల ఇళ్లకు త్రాగునీటి సరఫరా అందిస్తున్నాం. మణిపూర్ అంతటా పక్కా ఇళ్లు నిర్మించాలన్నది మా అభిమతం. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ మణిపూర్ ప్రజలతోనే ఉంటుంది. గతంలో ఢిల్లీ నుంచి నిర్ణయాలు మణిపూర్‌కు రావడానికి నెలలు, సంవత్సరాలు పట్టేవి. ఓటు బ్యాంకు రాజకీయాలు ఈశాన్య భారతాన్ని ఇబ్బంది పెట్టాయి. కానీ గత 11 ఏళ్లుగా.. ఇక్కడి ఎన్నో సంక్షోభాలు పరిష్కారానికి నొచుకున్నాయి. ఇప్పుడున్న ప్రభుత్వంతో నిర్ణయాలు అమలు కావడానికి ఎంతో సమయం పట్టదు. మీరు కలలు కనండి. మేము వాటిని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోంది. అభివృద్ధిలో మణిపూర్ దేశంతో పాటు ముందుకు సాగుతుంది" అని అన్నారాయన. మోదీ ఇవాళ రూ.8,500 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు మణిపూర్‌లో శంకుస్థాపన చేశారు. ఇంఫాల్‌కు కొత్త ఎయిర్‌పోర్ట్, కొత్త హైవేలు, రైలు-రోడ్డు మార్గం అనుసంధానం, జిరిబమ్ ఇంఫాల్ మధ్య రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఈ కార్యక్రమం కంటే ముందు.. చురాచంద్‌పూర్‌లో హింసాత్మక ఘటనల కారణంగా నిరాశ్రయులైన వారిని కలిసి ప్రధాని మోదీ మాట్లాడారు. ఆ సమయంలో వాళ్లకు ఆయన ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు, హక్కుల విషయంలో మైతేయి, కుకీ తెగల మధ్య 2023 మే నెలలో ఘర్షణలు మొదలై.. ఆ అల్లర్లలో హింస ప్రజ్వరిల్లింది. ఆ ఘర్షణల్లో 250 మంది దాకా మరణించారు. వేలాది మంది(60 వేల మందికిపైనే) నిరాశ్రయులయ్యారు. అప్పటి నుంచి అక్కడ ఇంటర్నెట్ సేవలపై ఆంక్షల కారణంగా.. బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ నేపథ్యంతో.. వేల మంది ఇంకా తమ ఇళ్లకు చేరకుండా క్యాంపుల్లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే బీరెన్ సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో తన సీఎం పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. ఇదిలా ఉంటే.. గతంలో.. మోదీ 2014లో ప్రధాని అయిన తర్వాత 2018లో ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను తొలిసారి సందర్శించారు. ఆ సమయంలో ఇంఫాల్ నగరంలో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, 2022లో కూడా ఆయన మణిపూర్‌కు వర్చువల్ రూపంలో అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం కోసం ప్రసంగించారు. హింసాత్మక ఘర్షణల తర్వాత మోదీ ఇక్కడ పర్యటించడం ఇవాళే తొలిసారి(29 నెలల తర్వాత). 2023 జూలై 20న, హింసపై తొలిసారి పార్లమెంటులో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు విమర్శలు ఎక్కు పెట్టాయి. మోదీ పర్యటన.. మణిపూర్ ప్రజలను అవమానించడమే అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.

**చురాచాంద్ పూర్ సభలో ప్రధాని మోదీ శాంతి సందేశం**

ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన పెద్ద విషయమేమీ కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్ చాలా కాలంగా సమస్యల్లో ఉంది. ఇప్పుడు ప్రధాని అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది పెద్ద విషయం కాదు. ప్రస్తుతం దేశంలో అసలు సమస్య 'ఓటు దొంగతనం' అని పేర్కొన్నారాయన. ఇక.. మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదంటూ మోదీ మణిపుర్ పర్యటనపై ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. "రెండేళ్ల తర్వాత బాధితులను పరామర్శించడానికి వెళ్లడం బాధాకరం. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడకు వెళ్లే వాళ్లు. స్వాతంత్ర్యం నుంచి అందరూ ప్రధానులు ఇదే సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ప్రధాని మోదీ మాత్రం రెండేళ్లు ఆలస్యంగా దాన్ని పాటిస్తున్నారు అంటూ ఆమె ఎద్దేవా చేశారు.

# ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా అధికార పరిధిని అతిక్రమించడమే

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టు లో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. రాజ్యాంగానికి అనుగుణంగా ఎన్నికల జాబితా సవరణ, ఎన్నికల ప్రక్రియను చేపట్టే ప్రత్యేక అధికారం తమకు ఉందని ఈసీ పేర్కొంది.
అలాంటప్పుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్యానించింది. ప్రతి సాధారణ, శాసనసభ ఎన్నికలకు ముందు అక్కడ ఉన్న ఓటర్ల జాబితాలలోని ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమకు ఉంటుందని.. అందువల్లే బిహార్ ఎన్నికలకు ముందు ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించామని సుప్రీంకు తెలిపింది. ఓటర్ల జాబితా స్వచ్ఛత,




సమగ్రతను కాపాడుకోవడం తన చట్టబద్ధమైన బాధ్యత అని.. ప్రస్తుతం తాము అదే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసింది. బిహార్‌లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన 10కి పైగా పిటిషన్లను ఈనెల 10న సుప్రీంకోర్టు విచారించింది. ఈ ప్రక్రియను చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఈసీకి ఉందని స్పష్టంచేసింది. అయితే, ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో దీన్ని చేపట్టడం సమర్థనీయం కాదని అభిప్రాయపడింది. అదే సమయంలో దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ ప్రక్రియను కొనసాగించవచ్చని చెబుతూనే.. ఓటర్ల గుర్తింపునకు పరిశీలించే పత్రాల జాబితాలో ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డునూ చేర్చాలని ఈసీకి సూచించింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు (%జుజ%'%ం ాా×=%) ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. కాగా బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ (%జుశ్రీవవ్‌ుశీఅ జశీఎఎఱంంఱశీఅ%) ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన పిటిషన్‌లపై ఎన్నికల అధికారులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు.

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు.. 65 మంది మృతి

హమాస్ అంతమే లక్ష్యంగా గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. డ్రోన్లు, వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. తాజాగా శుక్రవారం కూడా గాజాలోని పలు ప్రాంతాలపై ఐడీఎఫ్ దళాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. గాజా నగరంలోని ఉత్తర ప్రాంతంపై ఐడీఎఫ్ కాల్పులు జరిపింది. ఈ దాడిలో 65 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన 14 మంది ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. గాజా నగరంలో అట్ ట్వామ్ ప్రాంతంలోని ఇంటిపై జరిపిన దాడిలో వారంతా మరణించినట్లు పేర్కొన్నాయి. అయితే, ఈ దాడులను పాలస్తీనా గ్రూప్ హమాస్ ఖండించింది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. హమాస్, ఇజ్రాయెల్ దాడులు రెండేండ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. 2023, అక్టోబర్ 7న ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని హమాస్ దాడికి పాల్పడింది. దీంతో 1200 మంది ఇజ్రాయెల్ పౌరులు చనిపోయారు. మరో 251 మందిని బందీలుగా హమాస్ పట్టుకెళ్లింది. ప్రతిగా గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతున్నది. హమాస్ తుదముట్టించే వరకు గాజాపై దాడులు చేస్తామంటూ ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇందులో భాగంగా గాజా



స్ట్రిప్‌పై భీకర దాడులు చేపడుతోంది. ఇక ఈ దాడుల్లో ఇప్పటివరకు 64 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతిచెందారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 64,231 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరో 400 మందికిపైగా ఆచూకీలేకుండా పోయారని తెలిపింది. మృతుల్లో సగానికిపైగా మహిళలు, చిన్నారులు ఉన్నారని పేర్కొంది.

## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు..



**ఇంటర్నెట్‌డెస్క్:** జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.

## సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'



**ఇంటర్నెట్ డెస్క్:** పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది.

**మౌన ప్రేక్షకుడిగా ఉండొద్దు..**

రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## ఢిల్లీలో కలకలం.. తాజ్ ప్యాలెస్ హొటల్‌కు బాంబు బెదిరింపు

బాంబు బెదిరింపు మెయిల్స్ గత రెండు రోజులుగా కలకలం రేపుతున్నాయి. శుక్రవారం ఉదయం ఢిల్లీ హైకోర్టుకు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్ చేశారు. ఆ ఘటనను మరువక ముందే మధ్యాహ్నం బాంబే హైకోర్టుకు కూడా అదే తరహా మెయిల్ వచ్చింది. బాంబులతో కోర్టును పేల్చేస్తామని పేర్కొన్నారు.



కానీ పై రెండు ఘటనల్లో కూడా అవి ఆకతాయిలు చేసిన బెదిరింపు మెయిల్‌లు అని పోలీసుల విచారణలో తేలింది. భద్రతా సిబ్బంది బాంబ్ స్క్వాడ్స్‌తో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి బాంబులు లభ్యం కాలేదు. ఇవాళ ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ హొటల్‌కు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని తనిఖీలు చేయగా ఎలాంటి బాంబు దొరకలేదు. దాంతో అది కూడా ఆకతాయి మెయిలేనని ఢిల్లీ పోలీసులు నిర్ధారించారు.

## రాకెట్లకూ 'దుస్తులు' కుట్టాడు.. 'ఇస్రో' మెప్పు పొందాడు!

**తిరువనంతపురం:** మనుషులకే కాదు.. రాకెట్లకూ 'దుస్తులు' కుట్టారు. టైలరింగ్‌లో తనదైన పనితీరుతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆదరణ పొందారు. ఆయనే కేరళ నెడుమంగడ్‌లోని వాండా జంక్షన్‌కు చెందిన దర్జీ మోహనన్ (67). అనారోగ్య సమస్యలతో ఇటీవల తుదిశ్వాస విడిచిన ఆయనకు ఇస్రో సిబ్బంది నివాళులర్పించారు. ఓ దర్జీగా దేశ అంతరిక్ష కార్యక్రమాలకు ఆయన అందించిన ప్రత్యేక సేవలను గుర్తుచేసుకున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 1987లో కేరళలోని వళియమాలలో తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అప్పటికే మోహనన్ వాండా జంక్షన్‌లో ఓ చిన్న టైలర్ దుకాణం నడిపేవారు. 1995 నుంచి ఇస్రో ఉద్యోగులకు దుస్తులు కుట్టడం ప్రారంభించారు. అత్యుత్తమ పనితీరుతో అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లకు అంతరిక్ష పరిశోధనల్లో ఉపయోగించే పరికరాల విడిభాగాలకూ ఆయన సేవలు విస్తరించాయి. రాకెట్ భాగాలు, ఇతర విడిభాగాలను కప్పి ఉంచేందుకు ఉపయోగించే వస్త్రాలను కుట్టడం ప్రారంభించారు. టైలరింగ్ విషయంలో సాధారణ వాటితో పోలిస్తే ఇస్రో అవసరాలు, ఉపయోగించే మెటీరియల్ ఎంతో భిన్నం. దీనికి అనుగుణంగా ఆయన తనను తాను మెరుగులు దిద్దుకున్నారు. రాకెట్ ప్రయోగాల సమయంలో శాస్త్రవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యూనిఫాంలు విస్తృత గుర్తింపు పొందాయి. పెద్దగా చదువు లేకపోయినా.. పని విషయంలో తన తండ్రి నిత్య విద్యార్థిగా ఉండేవారని మోహనన్ కుమారుడు రాజేశ్ చెప్పారు.

# మేం పార్టీ మారలేదండి

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఆదేశించింది. స్పీకర్ జాప్యం చేయడంతో బీఆర్ఎస్ నేతలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీం కోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేపై చర్యలకు గడువు విధించింది. దీంతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇటీవలే నోటీసులు జారీ చేశారు. దీంతో పది మంది ఎమ్మెల్యేలు తాజాగా స్పీకర్ నోటీసులకు వివరాణ ఇచ్చారు. అయితే విశేషం ఏమిటంటే పది మంది ఎమ్మెల్యేల్లో 8 మంది తాము పార్టీ మారలేదని వివరణ ఇవ్వడం ఇప్పుడు ఆశ్చరకరంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని ప్రతిపక్షం ఆరోపించింది. ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం, వారిని అనర్హులుగా ప్రకటించాలని పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు గత జులై 31న తీర్పు ఇచ్చి, స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఆదేశాలు ఆలస్యాన్ని విమర్శించి, పార్లమెంట్‌కు ఈ విధానాన్ని పునర్విచారించాలని సూచించింది. ఫిబ్రవరి నుంచి నోటీసులు జారీ అయ్యాయి, ఇది రాజకీయ ఒత్తిడిని పెంచింది. ఈ కేసు రాష్ట్రంలో పార్టీ మార్పులకు ఆటంకం కల్పుతున్నట్లు కనిపిస్తోంది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా స్పీకర్‌కు సమాధానాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం నియోజకవర్గాల అభివృద్ధి కోసమేనని, పార్టీ సభ్యత్వం మారలేదని చెప్పారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలే యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ వంటివారు బీఆర్ఎస్ సూత్రాలకు నిబద్ధులమని పేర్కొన్నారు. కొందరు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని, సీఎంతో కలయికలు గౌరవార్థమేనని వివరించారు. ఇక దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం మరిన్ని రోజులు కావాలని కోరారు. 8 మంది ఎమ్మెల్యేకు ఇందుకు ఆధారాలు కూడా చూపించారు. స్పీకర్ వాటిని ఫిరాయింపు ఆరోపణలు చేసినవారికి పంపారు. కొందరు ఎమ్మెల్యేలకు ప్రభుత్వ పదవులు లభించాయి. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వ్యవసాయ సలహాదారు పాత్ర, అరికెపూడి గాంధీకి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ స్థానం ఇచ్చారు. ఇది బీఆర్ఎస్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. గతంలో అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసి, పార్టీలో బ్రోకర్లు ఉన్నారని అన్నారు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెప్పడం మాట మార్పుగా కనిపిస్తోంది. పాడి కౌశిక్‌రెడ్డి వంటి నాయకులు సవాల్ విసిరారు. ఈ పదవులు ఫిరాయింపు ఆరోపణలను మరింత బలపరుస్తున్నాయి, ఎందుకంటే అవి ప్రతిపక్షాలకు కేటాయించాల్సినవి. స్పీకర్ ప్రసాద్ కుమార్ ఒక్కొక్కరినీ విచారించనున్నారు. బీఆర్ఎస్ ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, న్యాయవాదులు హాజరుకావాలి. విచారణలు ఆలస్యం చేయకుండా చూడాలని స్పీకర్ హెచ్చరించారు. ఈ ప్రక్రియ బీఆర్ఎస్‌కు ప్రయోజనం కలిగించవచ్చు, ఎందుకంటే ఫిరాయింపులు ఆగిపోయాయి. మొత్తంగా, ఈ కేసులు తెలంగాణలో రాజకీయాలను మార్చవచ్చు. అనర్హత తీర్పు వచ్చిన తర్వాత ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇది కాంగ్రెస్ ఆధిపత్యాన్ని పరీక్షిస్తుంది. రాజ్యాంగపరమైన బాధ్యతలు, రాజకీయ అవకాశవాదం మధ్య సమతుల్యత అవసరమని ఈ సంఘటనలు సూచిస్తున్నాయి.

# కక్ష రాజకీయాల్లో తెలంగాణ తీరు వేరు!



తెలంగాణలో ఈ-ఫార్ములా కేసు ఆసక్తికరంగా మారుతోంది. ఈ-ఫార్ములా రేసు సంస్థకు రూ.44 కోట్లు విడుదలకు బాధ్యుడిని తానేనని, అందులో తప్పేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కుండబద్దలు కొట్టడం ఒక రకంగా ధైర్యమైన పనే అని చెప్పాలి. అయితే ఈ ఉదంతంలో క్విడ్ ప్రో కో జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ చెప్పిన తీరు చూస్తే ఊహాజనిత అంశాలపై ఆధారాపడే ఆ నిర్ణయానికి వచ్చారా? అనిపించకమానదు. ఈ వ్యవహారంలో అసలు తప్పు జరిగిందా లేక కేటీఆర్‌పై పనికట్టుకుని కేసు పెట్టారా? అన్నది పరిశీలించాల్సిన విషయం. కాంగ్రెస్‌కు మద్దతిచ్చే ఒక పత్రిక ఫార్ములా ఈ రేస్ స్కామ్‌లో రూ.600 కోట్ల క్విడ్ ప్రోకో అన్న శీర్షిక పెట్టింది. దానిని చూస్తే అంత భారీ మొత్తం బీఆర్ఎస్‌కు లభించిందా అనిపిస్తుంది. కాని మొత్తం కథనం చూస్తే ఈ మొత్తం వ్యవహారంలో హెచ్ఎండీఏ బోర్డు ఖజానా నుంచి మొత్తం రూ.54.87 కోట్లు దుర్వినియోగం అయ్యాయని, అప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ కథ ఆగిపోయిందని, లేకుంటే రూ.600 కోట్ల స్కామ్ జరిగేదని ఏసీబీ నివేదిక స్పష్టం చేసిందని ఆ పత్రిక రాసింది. కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే ఇది స్కామ్అని ఏసీబీ కూడా చెప్పేది కాదన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ ఫార్ములా రేసులో రూ.600 కోట్లు ఖర్చు చేసేలా అగ్రిమెంట్స్ చేసుకున్నారని, ఇందుకు పలు రూపాలలో ప్రతిఫలం పొందేలా ప్రణాళిక రూపొందించారని ఏసీబీ తెలిపిందట. మొత్తం రూ.600 కోట్లు ఖర్చు చేస్తే, ఆ మొత్తం అంతా బీఆర్ఎస్‌కు ఎలా వెళు తుందో, అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుందో అర్థం కాదు. ఈ ఫార్ములా రేస్ ఒక సీజన్ లో నిర్వహిస్తే అయ్యే ఖర్చు ఎంత? అందులో క్విడ్ ప్రోకోకి ఎంత అవకాశం ఉంటుంది అన్నది ఆలోచిస్తే పలు సందేహాలు వస్తాయి. బ్రిటన్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ , హైదరబాద్‌కు చెందిన గ్రీన్ కో, ఎస్‌నెక్స్ట్ జెన్ అనే సంస్థల మధ్య ఈ రేసు నిర్వహణకు 2022లో త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది, 2023 ఫిబ్రవరిలో సీజన్ తొమ్మిదిగా రేసు నిర్వహించారు. ఆ తర్వాత బ్రిటన్ కంపెనీకి, నెక్స్‌ట్ జెన్ మధ్య విబేధాలు తలెత్తాయి. ఈ ఫార్ములా సంస్థ తనకు రావల్సిన నిధులు రాకపోవడంతో రేసును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. నెక్స్‌ట్ జన్ సంస్థకు ఈ రేస్‌లో నష్టం వచ్చిందట. ఆ మీదట ఆ కంపెనీ తదుపరి సీజన్లకు రూ.600 కోట్లు ఖర్చు చేయలేక చేతులెత్తేసింది. దాంతో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవ తీసుకుని ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థతో మున్సిపల్ శాఖ మరో ఒప్పందం చేసుకుని ఈవెంట్ నిర్వహణకు అన్నీ కలిపి రూ.110 కోట్లు చెల్లించడానికి అంగీకరించారు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సంఘం ఆదేశాలు తీసుకోకుండా ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు 2023 అక్టోబర్ లో హెచ్ఎండీఏ నుంచి కేటీఆర్ రూ.45.71 కోట్ల నిధులు విడుదల చేయించారన్నది అభియోగం. ఆర్థిక శాఖ నుంచి కూడా అనుమతులు తీసుకోలేదన్నది మరో అభియోగం. ఫలితంగా హెచ్ఎండీఏకి రూ.75 కోట్ల నష్టం వచ్చిందని ఏసీబీ వాదన. దీనిని పరిశీలిస్తే కేటీఆర్ తీసుకున్న నిర్ణయాలలో సాంకేతిక లోపాలు ఉన్నట్లు అనిపిస్తుంది. ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు నిర్దిష్ట నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఏ మంత్రి అయినా స్వతంత్రంగా ఇలా చొరవ తీసుకుంటే ఇబ్బందులు వస్తామి, మంత్రిగా కెటిఆర్ ఉద్దేశంలో ఏదైనా లోపం ఉంటే తప్పే అవుతుంది. కాని ఆయన చెబుతున్న దాని ప్రకారం హైదరాబాద్ ఇమేజీని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడానికి ఈ రేస్ ఉపయోగపడుతుంది. అది నిజమా? కాదా? అన్నదానిని ప్రస్తుత ప్రభుత్వం చర్చించిందో లేదో తెలియదు. ఏసీబీ ఆ కోణం జోలికి వెళ్లినట్లు అనిపించదు. కాగా ఈ ఈవెంట్లో బీఆర్ఎస్‌కు భాగస్వామిగా ఉన్న గ్రీన్ కో, దాని అనుబంధ సంస్థల ద్వారా రూ.41 కోట్ల ఎలక్టోరల్ బాండ్ల నిధులు వచ్చాయట. ఆ తర్వాత గ్రీన్ కో, ఈ ఫార్ములా సంస్థలు ఈవెంట్ ప్లాన్ చేశాయన్నది అభియోగంగా ఉందని మీడియా వార్తలు సూచిస్తున్నాయి. ఈ గ్రీన్ కో సంస్థ ఈ ఈవెంట్లో భాగస్వాములుగా ఉన్న ఇతర కంపెనీలతో తమ ఉత్పత్తుల మార్కెటింగ్ ఒప్పందాలు చేసుకుందట. గ్రీన్ కో కంపెనీ బీఆర్ఎస్ కు నిధులు ఇవ్వడం ఎలా తప్పు అవుతుంది? ఆ మాటకు వస్తే బీజేపీ, కాంగ్రెస్ లకు అనేక కంపెనీలు విరాళాలు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఇచ్చాయి. వాటికే పలు ఇతర రాజకీయ పార్టీలకు అదే విధంగా నిధులు అందాయి. ఆ కంపెనీలు ప్రభుత్వంలో కాంట్రాక్టులు పొందుతుంటాయి. ఈ బాండ్లు ఇవ్వకపోయినా కాంట్రాక్టులు చేస్తుంటాయి. . అందులో క్విడ్ ప్రోకో ఉందని ఆరోపిస్తే దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు వచ్చిన ఎలక్టోరల్ బాండ్లు, ఆయా కంపెనీలతో ఉన్న సంబంధాలపై విచారణ చేయించాలి. అందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దమా? పైగా ఎలక్టోరల్ బాండ్స్‌కు, ఈ కేసుకు లింక్ పెట్టిన తీరు కూడా అంత సమర్థనీయంగా లేదు. గ్రీన్ కోకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఏమైనా భారీ రాయితీ నిబంధనలకు విరుద్దంగా వచ్చిందా అన్నది ఎక్కడా చెప్పినట్లు లేదు. పైగా వారు కూడా ఇందులో ఎంతొకొంత మొత్తం ఖర్చు చేయాల్సి ఉంటుంది కదా! కేటీఆర్ సహా పదిమందిపై ఏసీబీ కేసులు పెట్టింది. దీనిపై కేటీఆర్ స్పందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంపిన రూ.45.71 కోట్ల నిధులు ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు చేరాయని, ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఎవరూ కోరకపోయినా, ఇందులో అవినీతి ఉందా? లేదా? అన్నదానిపై తాను లై డిటెక్టర్ టెస్ట్ కు సిద్దమని అని సవాల్ విసిరారు. అలాగే రేవంత్ కూడా సిద్దం అవుతారా అని ప్రశ్నించారు. రేవంత్ గతంలో ఓటుకు నోటు కేసులో నిందితుడుగా ఉన్న నేపథ్యంలో ఆయనకు ఈ సవాల్ చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో దొరికావా? లేదా? అని ఆయన అడిగారు. రేవంత్ పై అప్పట్లో కేసు పెట్టినందున ఏదో రకంగా తనపై ఏసీబీతో కేసు పెట్టించారన్నది కేటీఆర్ అభిప్రాయం.. తానే నిధులు విడుదల చేయించానని, హైదరాబాద్ ప్రతిష్ట కోసమే చేశానని కేటీఆర్ చెబుతున్నారు. ఒక రాజకీయ నేత ఇలా ధైర్యంగా తానే నిధులు మంజూరు చేశానని చెప్పడం అరుదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రేస్‌ను కొనసాగించకపోవడం వల్ల హైదరాబాద్‌కు ఈ రంగంలో వచ్చే అవకాశం ఉన్న వందల కోట్ల పెట్టుబడులు ఆగిపోయాయని ఆయన అంటున్నారు. ఈ కోణంలో ప్రభుత్వం జవాబు ఇవ్వడం లేదు. ఈ మొత్తం వ్యవహారంలో ఒక పరిణామం ఏమిటంటే కేటీఆర్‌ను, ఆనాటి మున్సిపల్ శాఖ కార్యదర్శిని ,ఇతర అధికారులను ఏసీబీ విచారించినా, ఎవరిని అరెస్టు చేయలేదు. అంతేకాక ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే కోర్టులో ఏసీబీ ఛార్జిషీట్ దాఖలు చేస్తుందని వార్తలు సూచిస్తున్నాయి. ఇది ఒకరకంగా మంచిదే. ఏదో కేసు పెట్టి ప్రతిపక్ష రాజకీయ పార్టీకి చెందిన వారిని, కొందరు అధికారులను ఇష్టం వచ్చినట్లు అరెస్టు చేయడం కన్నా, విచారణ తర్వాత కోర్టులో నేరుగా ఛార్జిషీట్ వేయడం సరైన చర్య. ఈ వార్తలను బట్టి కేటీఆర్‌ను, ఇతరులను అరెస్టు చేయకపోవచ్చన్న అభిప్రాయం కలుగుతుంది. ఇందులో కొత్తగా సాక్ష్యాలు పోయేవి కాని, సాక్షులను ప్రభావితం చేసేది కాని ఏమీ ఉండదు. నిధుల మంజూరుకు తానే బాధ్యుడనని కేటీఆర్ ఇప్పటికే చెప్పినందున, అందులోని ఉద్దేశాలపైనే దర్యాప్తు జరిపి ఈ క్విడ్ ప్రోకో అనో, ఎలక్టోరల్ బాండ్లు అనో కేసు పెట్టినట్లు అనిపిస్తుంది. ఏపీలో ఇప్పుడు జరుగుతున్న కక్ష రాజకీయాలు చూస్తున్నవారికి, తెలంగాణలో కూడా కొంతమేర అలాగే సాగుతున్నాయన్న విమర్శకు తక్కువ అవకాశం ఇచ్చారనుకోవాలి. ప్రభుత్వం ఈ కేసు ముందుకు వెళ్లడానికి అనుమతి ఇస్తుందా? దీనికి గవర్నర్ పర్మిషన్ కూడా తీసుకుంటారా? అన్నది చూడాలి. ప్రభుత్వం నేరుగా అనుమతి ఇచ్చినా కోర్టులో ఇది ఇప్పటికిప్పుడు తేలుతుందని అనుకోజాలం. ఒక వేళ కోర్టులో ఇందులో తప్పు జరిగిందని తేలితే కేటీఆర్‌కు రాజకీయంగా కొంత నష్టం జరుగుతుంది. కేసు కొట్టివేసే పరిస్థితి వస్తే రేవంత్ ప్రభుత్వం కావాలని ఈ కేసు పెట్టిందన్న అభిప్రాయం ఏర్పడుతుంది. ఏదిఏమైనా ఈ వ్యవహారంలో సాంకేతికంగా కొన్ని తప్పులు జరిగి ఉండవచ్చు కాని అవినీతి రుజువు చేయడం అంత తేలికైన పనికాకపోవచ్చు.

# ఆర్టీసీ అప్ డేట్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. స్మార్ట్ కార్డులను ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించింది. తెలంగాణ ఆర్టీసీ టికెటింగ్ మరియు బస్ పాస్ వ్యవస్థను ఆధునీకరించడానికి సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రయాణాలకు స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టనుంది. మొదట ఈ సౌకర్యాన్ని విద్యార్థుల బస్ పాస్‌లతో ప్రారంభించి, తరువాత మహిళల కోసం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం లబ్ధిదారులకు విస్తరించనున్నట్లు అధికారిక వర్గాలువెల్లడించాయి. టీజీఆర్టీసీ అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం, బస్ పాస్‌లు పొందడం, రెన్యువల్ చేయడం మరింత సులభం కావడంతో పాటు, సంస్థ డిజిటల్ టెక్నాలజీకి అనుగుణంగా ముందడుగు వేయనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలకుపైగా విద్యార్థి బస్ పాస్‌లు ప్రస్తుతం ఉన్నాయి. ఇప్పటివరకు విద్యార్థులు రెన్యువల్ కోసం ప్రత్యేక కౌంటర్లకు వెళ్లాల్సి వచ్చింది. ప్రతిపాదిత స్మార్ట్ కార్డు వ్యవస్థ అమలులోకి వస్తే, వీటిని డిజిటల్‌గా రీఛార్జ్ చేసుకోవచ్చు. ఇకపోతే, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో అమలులో ఉన్న స్మార్ట్ కార్డు మోడళ్లను ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే బెంగళూరు, ముంబై, లక్నో వంటి మహానగరాల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉందని తెలుసుకున్న టీజీఎస్ ఆర్టీసీ అధికారులు రాష్ట్రంలోనూ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పద్ధతిని, అక్కడ స్మార్ట్ కార్డులు మంజూరు చేసే విధానాన్ని అధ్యయనం చేయనుంది. . ఎప్పటి నుంచి అంటే? అధ్యయనం చేసిన తర్వాత... ఆ యా రాష్ట్రంలో సమగ్ర అధ్యయనం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులను గుర్తించి, తెలంగాణలో ప్రయాణికులకు అనుకూలంగా అమలు చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం రాబోయే నెలల్లో దశలవారీగా ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం కింద ఉచితంగా ప్రయాణించడానికి మహిళలు తమ ఆధార్ కార్డులు చూపించాల్సి వస్తోంది. స్మార్ట్ కార్డులు ప్రవేశిస్తే ఈ ధృవీకరణ అవసరం ఉండదు. దీంతో ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు వినియోగించే లక్షలాది మహిళలకు మరింత సౌలభ్యం కలుగుతుందని భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నమూనాలను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే స్మార్ట్ కార్డుల రూపకల్పన పై టీజీ ఆర్టీసీ తుది నిర్ణయం తీసుకోనుంది

## రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమే

-మొదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు.. కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు. మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయిందని స్పష్టం చేశారు. సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవాలని మోదీ కాళ్ళు మొక్కి బయటపడాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడుతారని ప్రశ్నించారు. కేటీఆర్ ,హరీష్ రావు మోదీ దగ్గర మొకరిల్లడానికి, మళ్ళీ మోదీని కలువాలని చూసేది వాస్తవం కాదా..? అని నిలదీశారు. కేసీఆర్ పది ఏండ్లు పాలించి వందేండ్లకు సరిపడా దోచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. స్పీకర్, ఎమ్మెల్యేల మధ్య నడుస్తున్న వ్యవహారమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు చెప్పిన దాన్ని స్పీకర్ ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ వాది సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశం ప్రధాని మోదీ, రాహుల్ గాంధీగా విడిపోయిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తును, రాజ్యాంగాన్ని కాపాడాలని తపన పడుతున్నారని పేర్కొన్నారు. మోదీ ఓట్ చోరీ చేసి మూడో సారి అధికారంలోకి ఎలా వచ్చారో.. ఆధారాలతో సహా రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఓట్ చోరీ చేసి మోదీ దొరికిపోయారని ఆరోపించారు.

సీబీఐ, ఈడీల మీద నమ్మకం లేదని రాహుల్ గాంధీ చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీతో తాను కూడా ఏకీభవిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అందుకే కేటీఆర్ లాంటి వాళ్ళతో మోదీ మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పజెప్పితే 48 గంటల్లో తెలుస్తామన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసి, రాజ్యాంగం మార్చి మనువాద రాజాకీయం చేయాలనుకున్న బీజేపీతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఫార్ములా ఈ కార్ రేసులో కేటీఆర్ అడ్డంగా దొరికిపోయిన దొంగ అని పేర్కొన్నారు. కేటీఆర్ ఖచ్చితంగా లోపలికి వెళ్తారని మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు.

## ఫార్ములా ఈ-రేసు కేసులో కీలక పరిణామం



**హైదరాబాద్:** తెలంగాణలో ఫార్ములా ఈ-రేసు కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏసీబీ ఇప్పటికే సమగ్రంగా నివేదికను రెడీ చేసింది. ఇక, తాజాగా ఆ రిపోర్టు తాజాగా విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది. దీంతో, ఈ కేసులో ఏం జరుగుతుందా? అనే సస్పెన్స్ నెలకొంది. వివరాల ప్రకారం.. ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ నివేదిక విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది. కాగా, మరో రెండు రోజుల్లో ఫైల్‌పై విజిలెన్స్ తుది నిర్ణయం తీసుకోనుంది. అనంతరం, ప్రభుత్వానికి ఫార్ములా ఈ-రేసు కేసు తుది నివేదికను అందజేయనుంది. ఒకవేళ, అక్కడ ఆమోదం వచ్చిన వెంటనే నిందితులపై చార్జిషీటు దాఖలు చేసేందుకు తిరిగి నివేదిక ఏసీబీకి చేరనుంది. ఇక, ఫార్ములా ఈ-రేసు కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలతో పాటు మరో ఇద్దరు ఏ4, ఏ5 నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈ-కారు రేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది.

## రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకు ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ మిత్రకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు (ఎంపి)ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ...ఆర్.కృష్ణయ్య బీసీ ఉద్యమ నాయకుడుగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడని,1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి బీసీ సంక్షేమంకోసం పోరాటాలు చేసిన నాయకుడని కొనియాడారు. 2014లో ఆయన ఎల్బీ నగర్ నియోజక వర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందాడని ఆయన ప్రస్తుతం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నా డని అయన ఆయురారోగ్యాలతో ఉండాలని మిత్రకృష్ణ ఆకాక్షించారు.


# జాతి ఐక్యతకు దోహదకారి హిందీ




భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏక తాటిపై నడిపి, హిందీ భాష ఆనాడు దోహద పడిందనే భావనతో గాంధీజీ స్ఫూర్తితో, 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగం లోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ పొందు పరిచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా నుండి ఈ తేదీని "హిందీ దివస్" (రాష్ట్ర భాషా దినోత్సవం)గా జరుపుకోవడం ఆనవాయితీ. ప్రశంసలు పొందిన భారతీయ పండితుడు, చరిత్ర కారుడు, వేదాంతవేత్త, సాహితీ వేత్త, హిందీ పండితుడు, సర్వోదయ కార్యకర్త, గాంధేయ వాది, పాత్రికేయుడు, రాజకీయ నాయకుడు, సంస్కృత భాషపై సాధికారికత కలిగిన, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బీయాహర్ రాజేంద్ర సింహ్, 1949 సెప్టెంబర్ 14న తన 50 వ పుట్టిన రోజున, హిందీని అధికారిక భాషగా స్వీకరించిన తరువాత వారి ప్రయత్నాలు ఫలించాయి. ఈ మేరకు హిందీకి అనుకూలంగా బియాహర్ రాజేంద్ర సింహాతో పాటు హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త్ మరియు సేథ్ గోవింద్ దాస్ చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ భారత రాజ్యాంగ సభ భారతదేశ రిపబ్లిక్ యొక్క రెండు అధికారిక భాషలలో దేవనాగరి లిపిలో వ్రాయబడిన ఒకటిగా హిందీని రాజ్యాంగ సభ ఆమోదంతో స్వీకరించింది. 1949 సెప్టెంబరు 14వ తేదీన హిందీని జాతీయ భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, ఈ నిర్ణయం 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 343 ప్రకారం, దేవనాగరి లిపిలో వ్రాసిన హిందీని అధికారిక భాషగా స్వీకరించారు. మొత్తం మీద, భారత దేశంలో 22 షెడ్యూల్డ్ భాషలు ఉన్నాయి, వాటిలో రెండు అధికారికంగా యూనియన్ స్థాయిలో ఉపయోగించ బడతాయి: హిందీ, ఇంగ్లీష్. అధికారిక భాష హిందీ దేవనాగరిక లిపి నుంచి రూపొందించ బడింది. ఈ భాష ఇండో యూరోపియన్ భాష సంతతికి సంబంధించిన ఇండో-ఆర్యన్ శాఖకు చెందినది. హిందీ అంటే "పర్షియన్ కానుక" అని అర్థం. హిందీ" మరియు "హిందూ" అనే పదాలు పాత పర్షియన్ కు చెందినవి, ఇవి "సింధు నది"ని సూచించే సంస్కృత పేరు సింధు నుండి వచ్చాయి. దీని అర్థం " హింద్ (భారత దేశం) యొక్క లేదా చెందినది". హిందీ భాష చాలా వరకూ సంస్కృతం నుంచి గ్రహించ బడినది. అయితే కాలక్రమంలో ఉత్తర భారతదేశం లోని ముస్లిం ప్రభావం వల్ల పర్షియన్, అరబిక్, టర్కిష్ పదాలు హిందీలో చేరి ఉర్దూ భాష ఆవిర్భవించింది. మనం శుద్ధ హిందీ(ప్యూర్ హిందీ) భాషను రేడియోలలో, టి.వి. వార్తలలో వినవచ్చు. ప్రస్తుతం చలామణిలో ఉన్న హిందీ భాష చాలా వరకూ సులభతరం చేయ బడింది. ఉత్తర భారత దేశంలో ఇస్లామిక్ పరిపాలన వచ్చిన తరువాత, పాత హిందీ పెర్షియన్, అరబిక్ నుండి అనేక రుణ పదాలను సంపాదిం చింది. ఇది హిందూస్థానీ అభివృద్ధికి దారి తీసింది. అవధి మరియు బ్రజ్ భాష వంటి సాహిత్య ప్రామాణీ కరణ ద్వారా హిందీ బెల్ట్ యొక్క వివిధ మాండలికాలు మరియు భాషలు ప్రాముఖ్యతను సంతరించు కున్నాయి. మొఘల్ కాలం (1800 లు) చివరి భాగంలో భాషా ప్రతిష్టను పొందింది. ఆధునిక హిందీ మరియు దాని సాహిత్య సంప్రదాయం 18 వ శతాబ్దం చివరిలో ఉద్భవించింది. ముందుగా దీనిని ఉత్తర భారత దేశం యొక్క భాషగా (ప్రస్తుత పాకిస్తాన్ తో సహా ) బ్రిటిష్ వలస వాదులు మరియు స్వదేశీ ప్రజలు స్వీకరించారు. 19 వ శతాబ్దం చివరలో, ఉర్దూ నుండి వేరుగా ఉన్న హిందూస్థానీ యొక్క ప్రామాణిక రూపంగా హిందీని మరింత అభివృద్ధి చేసే ఉద్యమం ఏర్పడింది. జాతిపిత మహాత్మా గాంధీ కూడా దేశంలో ఐక్యతను తీసుకు రావడానికి ఈ భాషనే వాడేవారు. ఈ భాషను "లాంగ్వేజ్ ఆఫ్ యూనిటి" అనేవారు. 9 రాష్ట్రాల్లో మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలలో అధికార భాష కాగా, 3 రాష్ట్రాల అదనపు అధికార భాష. బీహార్, ఛత్తీస్‌గడ్, గుజరాత్ (అదనపు), హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, మధ్యప్రదేశ్, మిజోరం (అదనపు), రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ (బ్లాక్స్, డివిజన్లు లేదా 10 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న జిల్లాల్లో) అండమాన్ మరియు నికోబార్ దీవులు, దాద్రా మరియు నగర్ హవేలి, డామన్ దయ్యూ, ఢిల్లీలలో రాజ్య మేలుతోంది. 1954 లో, భారత ప్రభుత్వం హిందీ వ్యాకరణాన్ని సిద్ధం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసిందిబీ కమిటీ నివేదిక 1958 లో "ఎ బేసిక్ గ్రామర్ ఆఫ్ మోడరన్ హిందీ"గా విడుదలైంది. రాతలో ఏక రూపతను తీసుకు రావడానికి, కొన్ని దేవనాగరి అక్షరాల ఆకారాన్ని మెరుగు పరచడానికి మరియు ఇతర భాషల నుండి శబ్దాలను వ్యక్తీకరించడానికి కృషి జరిగింది. ఇతరులు అర్థం చేసు కోవడాన్ని సులభమైన బాష హిందీ ఒక్కటేనని గుర్తు చేశారు. ప్రపంచం లోని చాలా దేశాలలో హిందీ భాషను మాట్లాడుతారు. భారత దేశం వెలుపల, హిందీ మాట్లాడేవారు నేపాల్ లో 8 మిలియన్లు, యూ.ఎస్.ఏ లో 8,63,077, మారిషస్ లో 4,50,170బీ ఫిజీలో 3,80,000బీ దక్షిణాఫ్రికాలో 2,50,292బీ సురినామ్‌లో 1,50,000బీ ఉగాండాలో 1,00,000బీ యునైటెడ్ కింగ్‌డమ్‌లో 45,800బీ న్యూజిలాండ్‌లో 20వేలు, జర్మనీలో 20వేలు, ట్రినిడాడ్ మరియు టొబాగోలో 26వేలు, సింగపూర్‌లో 3 వేలు, మారిషస్, ట్రినిడాడ్, అమెరికా, దక్షిణాఫ్రికా, న్యూజి ల్యాండ్ వంటి చాలా దేశాలలో ఇప్పటికీ హిందీ ముఖ్య భాషగా ఉంది. ఆసియా వెలుపల , భోజ్‌పురి , బిహారీ భాషలు , ఫిజియన్ మరియు ఇంగ్లీష్ ప్రభావంతో అవధి భాష (తూర్పు హిందీ మాండలికం) ఫిజీలో మాట్లాడ బడుతోంది. ఇది ఫిజీలో 1997 రాజ్యాంగం ప్రకారం "హిందుస్తానీ" గా పిలువబడే అధికారిక భాష. అయితే 2013 ఫిజి రాజ్యాంగంలో దీనిని " ఫిజి హిందీ " అని పిలుస్తారు. ఫిజీలో 3.8 లక్షల మంది మాట్లాడు తున్నారు. 2011 నేపాల్ జనాభా లెక్కల ప్రకారం నేపాల్‌లో సుమారు 77,569 మంది హిందీని మొదటి భాషగా, ఇంకా 1,225,950 మంది రెండవ భాషగా మాట్లాడతారు. దక్షిణాఫ్రికాలో రక్షిత భాషగా, రాజ్యాంగం ప్రకారం,దక్షిణాఫ్రికా భాషా బోర్డు ఇతర భాషలతో పాటు హిందీ పట్ల గౌరవాన్ని ప్రోత్సహిస్తున్నది. ఉర్దూ మాట్లాడే చాలా మంది పాకిస్తానీయులకు హిందీ అర్థం చేసుకోవడం చాలా సులభం. ఇది హిందీ మాదిరిగానే హిందూస్థానీ భాష యొక్క ప్రామాణిక రిజిస్టర్‌బీ ఆధునిక హిందీ నేడు 250 మిలియన్లకు పైగా ప్రజలకు మొదటి భాషగా, 1.8 బిలియన్ల ప్రజలు మాట్లాడే భాషగా ఉంది. అంటే దేశంలో 1/8 వ ప్రజలు ఉపయోగించే భాషగా, దేశాన్ని ఏకం చేసే భాషగా హిందీ గుర్తించ బడుతోంది. జాతీయ భాషగా వర్ధిల్లుతోంది. హిందీ నేర్చు కోవడానికి చాలామంది ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆర్టికల్ 351 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు తమకు నచ్చిన భాషలో పని చేయడానికి స్వేచ్ఛను కలిగి ఉన్నాయి. స్థానికేతర హిందీ మాట్లాడే వారిపై బలవంతపు రుద్దడానికి విస్తృతమైన ప్రతిఘటన, ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో (తమిళనాడు వంటివి) 1963 అధికారిక భాషల చట్టం ఆమోదించడానికి దారితీసింది. ప్రపంచం లోనే ఎక్కువగా మాట్లాడే భాషలలో ఒకటిగా హిందీ భాషకు ప్రత్యేక గుర్తింపు ఉండడం గమనార్హం. అయితే మాతృభాషపై ఉన్న మమకారముతో సంబంధిత రాష్ట్రములలో ప్రతివారికి విద్యా విధానాలు అందాలంటే తప్పని సరిగా మాతృభాష లోనే చదువు కోవాలి. విభిన్న భాషలు ఉన్న భారత దేశములో ఒకరి భావావేశాలు మరొకరు అర్థము చేసు కునేందుకు ఒక కనీస ఉమ్మడి భాష అవసరము ఎంతైనా ఉంది. ప్రపంచ దేశాల ప్రజలతో సంభాషించేందుకు ఇంగ్లీష్ కు ఉన్న ప్రాముఖ్యత మరియేఇతర భాషకు లేదు. ఇంగ్లీష్ నేర్చుకోవడం తప్పనిసరి అవుతున్నది. ఈ విధముగా హిందీయేతర ప్రాంతాలలో మూడు భాషలు నేర్చుకోవడం కష్టతరము, ఇబ్బందులకు హేతువు అవుతుంది. కనుక హిందీని అనవసరముగా నేర్చుకోమని బలవంత పెట్టకూడ దనేది విద్యావేత్తల అభిప్రాయం. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందుకే ప్రాథమిక దశలో విద్యార్థులకు మాతృ భాషలో విద్య నేర్చుకునే విషయంపై ప్రధానంగా దృష్టి నిలిపింది.

# తొలితరం నవలా రచయిత్రి





బొమ్మ హేమా దేవి తెలుగు సాహిత్య చరిత్రలో తొలి తరానికి చెందిన స్త్రీ నవలా రచయిత్రిగా విశిష్ట స్థానం పొందిన అరుదైన ప్రతిభావతి. 1931 సెప్టెంబర్ 14వ తేదీన నిజామా బాద్‌లో రామా గౌడ్, గంగాదేవి దంపతులకు జన్మించిన ఈమెకు యమున అని పేరు పెట్టారు. దాతృత్వం, ఉదారతకు కీర్తి పొందిన అపర దానకర్ణుడు రాజా నర్సాగౌడ్ పెద్ద మనుమరాలు అయిన ఆమెను చెల్లెలు రంజనతో కలిసి హైదరాబాదు నారాయణ గూడలోని ఆంధ్ర గర్ల్స్ హైస్కూలులో చదివించారు. ఆ పాఠశాలే ఆ కాలంలో నిజాం రాష్ట్రంలో ఏకైక తెలుగు మాధ్యమ విద్యాసంస్థ. విద్యాభ్యాసం ద్వారా సాహిత్యంపై ఆకర్షణ పెంపొందించి, ఆరంభ దశలోనే సృజనాత్మకతను ఆవిష్కరించ గలిగింది. పదహారేళ్ల వయసులో కరీంనగర్ జిల్లా మానకొండూరుకు చెందిన బొమ్మ నారాయణ గౌడ్‌తో వివాహం జరిగింది. వివాహానంతరం రుక్మిణి అనే పేరుతో కుటుంబ జీవితం ప్రారంభించినా, రచనా రంగంలో మాత్రం యమున, దేవిరమ వంటి కలం పేర్లతో సాహిత్య సృజన మొదలు పెట్టింది. నారాయణగౌడ్ ఇంజనీరుగా హైదరాబాదులో స్థిరపడడంతో, ఆ నగరమే ఆమె జీవితానికి, రచనలకు కేంద్రమైంది. 1973లో కోడలి పేరుతో "హేమా దేవి" అనే కలం పేరు స్వీకరించి వ్రాసిన కుంకుమ పూలు కథకు తొలి బహుమతి దక్కడంతో ఆ పేరే శాశ్వతమైంది. అప్పటి నుండి ఆమె రచనలు "బొమ్మ హేమాదేవి" పేరిట తెలుగు పాఠక లోకంలో విస్తారంగా ప్రసిద్ధి చెందాయి. హేమా దేవి రచనా ప్రస్థానం 1960లలో ప్రారంభమై, దాదాపు నలభై ఏళ్లపాటు అచంచలంగా కొనసాగింది. తొలి నవల భావన భార్గవి 1960లో వెలువడింది. అనంతరం నవధాన్యాలు, నవరసాలు, దీప, తార, లవ్ స్టోరీ, తపస్విని, కుంకుమ పూలు, నవ భారతి, ప్రేమే నేరమౌనా, వంటి నవలలు వెలువరించింది. నవలలతో పాటు వందకు పైగా కథలను కూడా రచించింది. అన్నపూర్ణ, అభయ, ఆలింగనము, ఇజాజత్ హై, ఏక్ స్కూటర్ కీ వాపసీ, మిస్టర్ అనంత్, మేఘన, బాంచెన్ దొరసానీ, చిరుదీపం, నవతరం వంటి కథలు సామాజిక అన్యాయాలు, కుటుంబ విభేదాలు, ప్రేమ, మానవ సంబంధాల వివిధ కోణాలను స్పష్టంగా ప్రతిఫలించాయి. రేడియో నాటికల రచనలోనూ ఆమె ప్రతిభ ప్రతిభా సంపన్నమైంది. పొగమంచు వంటి రేడియో నాటికలు ఆ కాలంలో శ్రోతల ఆదరణ పొందాయి. హేమా దేవి రచనలు ఆ కాలంలో ప్రసిద్ధిగాంచిన జయశ్రీ, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ప్రజాతంత్ర, తరుణ, కళాసాగర్, అనామిక, సామ్య, ప్రభవ మొదలైన పత్రికలలో ధారా వాహికలుగా వచ్చాయి. ఆమె సాహిత్యంలో మహిళా జీవితానుభవాలు, కుటుంబ ఆచారాలు, సంప్రదాయాల ఒత్తిడి మాత్రమే కాకుండా, బిసి వర్గాల వాస్తవాలు, దళిత జీవన చిత్రణ కూడా చోటు చేసుకున్నాయి. అందువల్ల ఆమెను తెలుగులో తొలి బిసి స్త్రీవాద రచయిత్రిగా పరిగణించారు. ుపశ్రీబస్త్రబ ఔశీఎవఅ ఔతీఱవతీం 1950-1975 వంటి పరిశోధన గ్రంథాల్లో ఆమె రచనలకు ప్రత్యేక ప్రస్తావన లభించింది. 2017లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సంగిశెట్టి శ్రీనివాస్ సంపాదకత్వంలో "బొమ్మ హేమాదేవి కథలు" అనే కథల సంకలనం వెలువడింది. ఈ గ్రంథం ఆమె సాహిత్య వారసత్వాన్ని తదుపరి తరాలకు చేరువ చేసింది. 1996 నవంబరు 26న 65 ఏళ్ల వయసులో హేమాదేవి కన్నుమూశారు. కానీ ఆమె సాహిత్యం మాత్రం చిరస్థాయిగా నిలిచింది. మహిళా స్వరాన్ని వెలుగులోనికి తెచ్చిన ఆమె రచనలు స్త్రీ వాద చైతన్యానికి బలాన్నిస్తూనే, సమాజంలోని అన్యాయాలపై ప్రశ్నలెత్తే అగ్ని జ్వాలలుగా నిలిచాయి. సరళమైన శైలి, యదార్థ వాదం, సామాజిక చైతన్యం కలగలిపిన ఆమె నవలలు, కథలు నేటికీ పాఠక హృదయాలను కదిలిస్తూనే ఉన్నాయి. అందువల్ల బొమ్మ హేమా దేవి తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయి కీర్తిని సంపాదించిన విశిష్ట రచయిత్రిగా నిలిచారు.

## కింది స్థాయి కార్యకర్తలను గుర్తించండి సారూ..!

### మంత్రిని కోరుతున్న కార్యకర్తలు



**అందోల్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో యువకులు అంతా కలిసి గెలిపిస్తే వారిని పక్కన పెట్టి అనుచరులను నమ్ముతూ కార్యకర్తలను పట్టించుకోకుండా,పెద్ద నాయకులకు మాత్రమే పదవులు కట్టబెట్టడం పట్ల కార్యకర్తలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు.కొత్తగా వచ్చిన వారికీ,ఓడించడానికి ప్రయత్నించిన వారికి పెత్తనం ఇవ్వడంతో కింది స్థాయి కార్యకర్తలు ఎవరికి చెప్పుకోలేక తెలియడం లేదని ఆందోళన చెందుతున్నారు.ఎన్నికల్లో అందోల్ ప్రజలకు యువకులకు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందన్నారు. మీరు ఇప్పటికైనా కార్యకర్తలకు జరుగుతున్నా కష్టాలను దృష్టిలో పెట్టుకొని రాయికోడ్ మండలంలో అయితే కాంగ్రెస్ అంటేనే కార్యకర్తలు ఎందుకు ఓటు వేశామని భాద పడుతున్నారన్నారు.ఒక పెద్ద నాయకుని వల్ల వచ్చే ఎన్నికల్లో ఎంపీటీసీలు,జడ్పీటీసీలు గెలిచే అవకాశాలు లేకుండా పోతుందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.పార్టీ కోసం,గెలుపు కోసం రూపాయి ఆశించకుండా కష్టపడిన వారిని గుర్తించాలన్నారు.

## రైతును మోసగించిన చేపల వ్యాపారిపై కేసు నమోదు

**ముస్తాబాద్,సెప్టెంబర్14(సూర్య రేఖ):** రైతును మోసం చేసిన చేపల వ్యాపారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల ప్రకారం.. కొండాపూర్ గ్రామానికి చెందిన మంద మల్లారెడ్డి సర్వే నెంబర్ 375,376,377 లలో గల 16 గుంటల భూమిని హైదరాబాద్ కు చెందిన స్వామి తనపై పట్టా చేసుకోని,డబ్బులు ఇవ్వకుండా ఏమి చేసుంటా వో చేసుకో అని బెదిరిస్తున్నాడని,శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.రైతును మోసం చేసిన స్వామిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మణికొండలో ఓ కాలనీ సర్వసభ్య సమావేశంలో మాజీ కౌన్సిలర్ వీరంగం..

### కాలనీలో జరిగిన అవినీతిని నిలదీస్తే దాడి.!

### రసాభాసగా కాలనీ సర్వసభ్య సమావేశం..



**మణికొండ,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** ప్రశాంతతకు మారుపేరైన మణికొండలో ఓ కాలనీ సర్వసభ్య సమావేశం రణరంగాన్ని తలపించింది. అక్రమాలు,అవినీతిని ప్రశ్నించినందుకు ఓ మాజీ కౌన్సిలర్ పట్టపగలే వీరంగం సృష్టించారు.సభ్యుల ముందే ఓకాలనీ వాసిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడి పిడిగుద్దుల వర్షం కురిపించారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది.అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఒక్క సమావేశం నిర్వహించలేదని,సుమారు రూ.2 కోట్లు వసూలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని అధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి,ఇతర సభ్యులను కొందరు కాలనీవాసులు నిలదీశారు.దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.ఈ క్రమంలో మాజీ కౌన్సిలర్ పద్మరావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. వేదికపై నుంచి దూకి,అవినీతిపై గళమెత్తిన రాజ్ కుమార్ అనే వ్యక్తిపై బూతులు తిడుతూ దాడికి తెగబడ్డారు.తన చేతికి ఉన్న కడియంతో రాజ్ కుమార్ తలపై బలంగా కొట్టడంతో అతనికి తీవ్ర రక్తస్రావమైంది. అడ్డువచ్చిన వారిని సైతం తోసివేస్తూ పద్మరావు,అతని అనుచరులు సుమారు పది మంది పిడిగుద్దులు కురిపించారు. మరికొందరు కర్రలతో వచ్చి భయానక వాతావరణం సృష్టించారని బాధితులు ఆరోపిస్తున్నారు. అసోసియేషన్ పేరుతో కొందరు పెద్దలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోతున్నారు.ఈ దాడి ఘటనతో అసోసియేషన్ రెండుగా చీలిపోయింది. తమకు న్యాయం చేయాలని అసోసియేషన్ అక్రమాలపై విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనతో కాలనీలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# రామాయంపేట పట్టణం సుందరీకరణ పనులు వేగవంతం







**టై బజార్ వేలం రద్దు..**
**ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వ్యాపారులు..**

**రామాయంపేట సెప్టెంబర్13(సూర్యరేఖ)** ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆదేశాల మేరకు కీలక నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల్లో ఆనందాన్ని నింపుతున్నారు.రామాయంపేట పట్టణంలో కూరగాయల మార్కెట్ టైబజార్ వసూల్ వేలంను రద్దు చేసిన నిర్ణయంపై రైతులు,వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే రోహిత్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఇక పట్టణ సుందరీకరణలో భాగంగా సంగారెడ్డి నుంచి వెలుకతుర్తి వెళ్లే 765 డీజి ప్రధాన రహదారి పై,అలాగే సిద్దిపేట వెళ్లే రహదారి డివైడర్ మధ్యన బటర్‌ఫ్లై లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది.దాదాపు రూ. 1.50 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు అధ్యక్షత వహించారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రామాయంపేటలో జరుగుతున్న సుందరీకరణ పనులు పూర్తయితే పట్టణం మరింత అందంగా మారనుందని రామాయంపేట పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సరాపు యాదగిరి,రమేష్ రెడ్డి,విప్లవ కుమార్,పిట్ల ప్రకాష్,మాజీ కౌన్సిలర్లు సుందర్ సింగ్,దానికి స్వామి, చింతల స్వామి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిప్పడ్ పల్లి గ్రామానికి చెందిన జానోలా అనిల్ కు అరుదైన గౌరవం





**అందోల్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** "జీవితం ఒక సాహస ప్రయాణం,ఎదురుకొనే ప్రతి అడ్డంకిని అవకాశంగా మార్చుకుంటే,విజయాన్ని సులభంగా అందుకోవచ్చు..మన శక్తిని,ధైర్యాన్ని గుర్తించండి..మీరు సాధించలేనిదేమీ లేదు." సరిగ్గా ఈ సూక్తిని అనుసరించి సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మారుమూల ప్రాంతమైన పిపడ్ పల్లి జానోళ్ల అనిల్ కుమార్ ఒక నిరుపేద కుటుంభంలో పుట్టి తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఎక్కడో మారుమూల గ్రామం అయిన ఆర్థికంగా వెనుకబడిన దళిత కుటుంబం నుండి హైదరాబాద్‌కి వచ్చి అష్టకష్టాలు పడి పట్టువధులని విక్రమార్కునిలా ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ,బీఈడీ పట్టా పుచ్చుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రో.గుండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్ఎండీసీ ప్రాజెక్ట్"పూర్తి చేసుకొని ప్రైవేట్ రంగంలో ఉద్యోగం చేసుకుంటూ తనకు తన జాతి మీద ఉన్న అంకితభావం మరియు బాబాసాహెబ్ డా బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి అనే బలమైన దృక్పథంతో తనకున్న కొద్ది సమయాన్ని జాతి అభివృద్ధి కోసం వేచిస్తూ శనివారం మిక్కీఐ (మాదిగ ఇంటిగ్రేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) జిహెచ్ఎంసి ఆర్గనైజేషన్ కి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.తన జాతి పారిశ్రామికంగా ఎదగాలని,ఎంతో మందికి జీవనోపాధి కల్పించాలి అనే అంశం మీద సుదీర్ఘంగా పని చేయుటకు సిద్ధపడ్డారు. తన మీద ఎంతో నమ్మకంతో మిక్కీఐ రాష్ట్ర కమిటీ తనకి అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.ఈ బాధ్యతలను తనకు ఇచ్చిన మిక్కీఐ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉత్తమ సేవలకే మంచి గుర్తింపు





**ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు గ్రహీతకు**
**మాజీ ఎమ్మెల్యే సన్మానం..**

**మంథనిటౌన్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** విధినిర్వాహంలో ఉపాధ్యాయులు విద్యార్ధులకు మంచి విద్యాబోధన అందిస్తూ వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడంలో మంచి గుర్తింపు లభిస్తుందని,ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించాలని,అప్పుడే మంచి గుర్తింపు వస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగాఎంపికై అవార్డు అందుకున్న మంథనికి చెందిన గీట్ల భరత్‌రెడ్డిని శనివారం ఆయన మంథనిలోని భరత్ రెడ్డి నివాసంలో కలిసి శాలువా,పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మంథనికే గర్వకారణమన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు ఈ విధంగా అంకిత భావంతో పని చేస్తూ విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కార్యాశాల..



**నిజాంపేట,సెప్టెంబర్13(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సేవా పక్షం సంబంధించి కార్యాశాల నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 నుండి మహాత్మాగాంధీ పుట్టిన రోజు అక్టోబర్ 2 వరకు పార్టీకి సంబంధించిన వివిధ కార్యక్రమాలను కార్యాశాలలో వివరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు సిద్ధిరాంరెడ్డి,కుమార్,మహేష్,అభిషేక్,బిజెపి నాయకులు అంజయ్య,లింగం,రమేష్,తిరుపతి,రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం..



**నిజాంపేట,సెప్టెంబర్13(సూర్యరేఖ)** మెదక్ ఎంపీ రఘునందన్ రావు సొంత నిధుల నుండి నిజాంపేట మండలం నందిగామ గ్రామానికి సెంట్రల్ సోలార్ లైట్లను అందించగా శనివారం సోలార్ లైట్లను గ్రామ సభ తీర్మానం మేరకు ఓపెన్ జిమ్,కు కేటాయించిన స్థలంలో సెంట్రల్ సోలార్ లైట్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.సెంట్రల్ సోలార్ లైట్లు కృషి చేసిన ఎంపీ రఘునందన్ రావు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,మండల అధ్యక్షుడు శేఖర్,శ్రీనివాస్ రెడ్డి,బాజా అంజయ్య అభిషేక్ రెడ్డి, నాలం నాగరాజుగౌడ్,భాజ దేవేందర్,కిషన్ నాయక్, నక్క స్వామి,దురగోళ్ళమహేష్, మహంకాళి,తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట యోధుల వార్షికోత్సవ వేడుకలు..



**బెల్లంపల్లి,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** మిట్టపల్లి వెంకటస్వామి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల వార్షికోత్సవం సందర్భంగా రడగంబాల బస్తీలో శోభాయాత్రా కార్యక్రమం నిర్వహించారు.సిపిఐ తెలంగాణ కంట్రోల్ కమిషన్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఆయన రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలు దృఢ సంకల్పంతో పోరాటాలను కొనసాగించాలని అభ్యర్థించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో తక్షణమే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ బూటకపు ఎదురుకాల్పుల పేరుతో నరమేధాన్ని కొనసాగించే చర్యలను తక్షణమే ఆపాలని విజ్ఞప్తి చేశారు. ప్రాపంచిక కార్మిక వర్గ దృక్పథాన్ని అర్థం చేసుకుని, హిందూ రాజ్యాన్ని స్థాపించాలని,సాగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలను ఐక్యంగా పోరాటాలకు ముందుకు రావాలని మిట్టపల్లి వెంకటస్వామి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య,పట్టణ పార్టీ కార్యదర్శి ఆడపు రాజమౌళి రైతాంగ సాయుధ పోరాట యోధులకు నివాళులు అర్పించారు.పట్టణ పార్టీ కార్యవర్గ సభ్యులు బొంకూరి రామ్ చందర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు.శనిగారపు రాజేందర్ పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు.బికేయంయు జిల్లా కార్యదర్శి డి.సి మాణిక్యం పట్టణ పార్టీ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, సిపిఐ ఏఐటీయూసీ సీనియర్ నాయకులు జూపాక కొమురయ్య,పట్టణ పార్టీ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం కే.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్ కృష్ణన్న

**సబ్బండవర్గాల అభివృద్ధికే కృష్ణయ్య పోరాటం..**

**జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా టైగర్ కృష్ణన్న జన్మదిన వేడుకలు..**

**భారీగా తరలివెళ్లిన షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన నాయకులు..**





**షాద్ నగర్,సెప్టెంబరు13(సూర్యరేఖ)** బిసి జాతిపిత,బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్,పార్లమెంట్ రాజ్యసభ సభ్యుడు,జాతీయ బీసీ సేన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న,జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్,ల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్,షాద్ నగర్ అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప నియోజకవర్గం కార్యదర్శి భూషణ్ నరేష్,అసెంబ్లీ సోషల్ మీడియా మొగిలేటి నరసింహులు,షాద్ నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఫరూక్ నగర్ మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ,మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి చౌదరిగూడ మండల మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షులు రాజు,లు హాజరై కేక్ కటింగ్ చేసి,భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ... ఆర్.కృష్ణయ్య 50సంవత్సరాల నుంచి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో విజయాలు సాధించారని తెలిపారు. దేశ చరిత్రలోనే బహుజనుల కొరకు పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని చెప్పారు.సంక్షేమ హాస్టల్‌లు గురుకుల పాఠశాలలో సన్నబియ్యం పెట్టియడంలో ఆర్.కృష్ణయ్య పాత్ర కీలకమన్నారు.అదేవిధంగా చట్టసభలలో 50శాతం రిజర్వేషన్లు కావాలని నిరంతరం పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని గుర్తు చేశారు.ఈ జన్మదిన వేడుకలలో జిల్లేడు చౌదరిగూడ మండల ఉపాధ్యక్షులు పుర్రె రాజు,అమృతం,చౌదర్ గూడ గ్రామ అధ్యక్షులు సి.శ్రీకాంత్,ఎలుకకూడ గ్రామ అధ్యక్షులు కే.యాదయ్య బి.బంధయ్య సి.యాదయ్య కే.విజయ్ కుమార్ భారీగా బీసీ సేన నాయకులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో రూ.500 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా





**ప్రహరీతో పాటు లోపల వేసిన షెడ్డుల తొలగింపు..**

**12 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్..**

**ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు..**

**హైదరాబాద్,సెప్టెంబర్13(సూర్యరేఖ)**ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా పని చేస్తోంది.ఈ బాధ్యతను హైడ్రాకు అప్పగించిన ప్రభుత్వం,నగరంతో పాటు చుట్టుపక్కల ప్రభుత్వ భూముల కోసం జల్లెడ పడుతోంది.ఈ క్రమంలో ఇప్పటికే వందలాది ఎకరాలను స్వాధీనం చేసుకున్న హైడ్రా తాజాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో రూ.500 కోట్ల విలువైన12 ఎకరాల భూమిని శనివారం స్వాధీనం చేసుకుంది.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శాతంరాయ్ గ్రామంలోని సర్వే నంబర్ 17 లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించింది.చుట్టూ నిర్మించిన ప్రహరీని,లోపల ఉన్న షెడ్డులను తొలగించింది.

**12 ఎకరాల భూమి స్వాధీనం..**

ఈ భూమిని 2011లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.అయితే ఈ భూమి తమదంటూ స్థానికంగా నాయకులుగా చెలామణి అవుతున్న ఓ నాయకుడితో పాటు అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ క్లెయిమ్ చేస్తోంది.ఈ మేరకు అక్కడ అనీష్ కన్స్ట్రక్షన్ సంస్థ బోర్డులు పెట్టింది. కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించడంతో స్థానికులు హైడ్రాకు ఫోటోలను పంపించారు. రాళ్ళు రప్పలతో వ్యవసాయ వినియోగానికి అవకాశం లేని ఈ ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తున్నామంటూ..అసఫ్ జాహీపైగా కుటుంబ వారసుల నుంచి కొన్నామంటూ కబ్జాదారులు చెబుతున్నారు.బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు కూడా ఇదే సమయంలో హైడ్రాకు ఫిర్యాదు చేశారు. స్థానికులతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది.స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించింది.

**శంషాబాద్ మండలంలో పైగా భూములు లేవు..**

శంషాబాద్ పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములు లేవని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారు.వేరే చోట ఉన్న ఆ భూముల రికార్డులను యిక్కడ చూపించి కబ్జాలకు పాల్పడినట్టు పేర్కొన్నారు.అనీష్ కన్స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన శ్రీపాదదేశ్ పాండే పలు భూముల వివాదాల్లో ఉన్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ఈ అంశాలన్నింటినీ పరిశీలించాక.. శంషాబాద్ మండలం శాతంరాయ్ గ్రామంలో ఉన్న12 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత.. ఆక్రమణలను హైడ్రా తొలగించింది.ఈ12ఎకరాలలో ఒక ఎకరం పరిధిలో ఉన్న కొన్ని నివాసాలు,ఒక దేవాలయం మసీదును కాపాడుతూనే మిగతా భూమికి కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది.ఈ మేరకు ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తున్నట్టు హైడ్రా బోర్డు పెట్టింది.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాలి

**ఉదయభాను చీబ్ జీ..**

**నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చీబ్ జీను సత్కరించిన అరుణ్ కుమార్ పటేల్**

**ఉప్పల్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** యూత్ కాంగ్రెస్ బలోపేతానికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాలని నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చీబ్ జీ సూచించారు.గాంధీభవన్ లో శనివారం తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉదయ్ భాను చీబ్ జీను ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా యూత్ కాంగ్రెస్ అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ ప్రథమ స్థానంలో నిలిచి అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చెరువులో పడి యువకుడు మృతి..



**నిజాంపేట,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలం నార్లపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం నార్లపూర్ గ్రామానికి చెందిన గొల్ల మహేష్(24)రోజు మాదిరిగానే ఉదయం తమ గేదెలను మేపుటకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కలా వెతుకుతుండగా గ్రామ శివారులో గల హైదర్ చెరువులో మృతుని చెప్పులు కనబడడంతో చెరువులో వెతకగా శవం లభ్యమయింది.మృతుడు మహేష్ తన గేదెలను మేపుతూ బర్రెలు చెరువులోకి వెళ్లడంతో వాటిని బయటకు కొట్టేందుకు చెరువులోకి వెళ్లడంతో ప్రమాదవశాత్తు నీట మునిగి ఊపిరాడగా చనిపోయినట్లు మృతిని అన్న సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ పేర్కొన్నారు.శవ పంచనామ నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన..



**ఉప్పల్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం బోనగిరి నుండి విచ్చేసిన గురు రమేష్ రాజ్ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.మూషిక వాహన,అదివో అల్లదిగో రామాయణ శబ్దం,కృష్ణం కలయసఖి, శ్రీమన్నారాయణ స్తోత్రం,రఘుకుల తిలక,గోవిందా గోవిందా,నంద కిశోర నవనీత చోర,అయిగిరినందిని, రామ రామ మొదలైన అంశాలను కళాకారులూ సిరి శ్రీ,శ్రీకీర్తన,చైత్ర ప్రణుతి బిందుశ్రీ,ప్రవస్తి,నిశిత,వర్షిణి చైతన్య జయంత్ నవ్యశ్రీ జ్యోతిర్మయిరెడ్డి, హింధుశ్రీ,జైస్వి,సయింతిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం జయప్రదం చేద్దాం..

**వెంకటేష్ యాదవ్.**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** తెలంగాణ ప్రజలపై ఔరంగజేబు అరాచక పాలనను అంతమొందించిన పరాక్రమ వంతుడు గొల్లకొండపై తెలంగాణ పౌరుషాన్ని,పొగరుగా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవిత విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుంకొని 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం అని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జియాగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో 17 సెప్టెంబర్ ఉదయం 8 గంటలకు తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరై ఘనంగా నివాళులు అర్పించనున్నారని వారితోపాటు మనమందరం వారి ఆశయాలను గుర్తుచేసుకుందాం అని,భారీ సంఖ్యలో పాల్గొనాలని వెంకటేష్ యాదవ్ పార్టీ నాయకులకు,శ్రేణులకు, అభిమానులకు పిలుపునిచ్చారు..

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజిమార్గం ద్వారా పరిష్కారం..




**బెల్లంపల్లి,సెప్టెంబర్13(సూర్యరేఖ)**జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మొత్తం 721 కేసులు రాజీమార్గం ద్వారా విజయవంతంగా పరిష్కారం పొందాయి.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్,ఏపీపిపిఓ అజయ్,లోక్ అదాలత్ సభ్యులు నల్లుల సంగీత,టి.ఉమా,సీనియర్ అడ్వకేషన్ ఠాకూర్ శివకుమార్,ఎల్.రాము,బాలు ఎం.శ్రీనివాస్, జూనియర్ న్యాయవాది చేను రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్జి ముఖేష్ మాట్లాడుతూ...రాజిమార్గమే రాజమార్గం.. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించడమే మా ముఖ్య లక్ష్యం..లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా న్యాయ సేవలు అందించడంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు.

## నందిగామ బ్రిడ్జి పనులను పర్యవేక్షించిన ఎస్ఐ రాజేష్..




**నిజాంపేట,సెప్టెంబర్13(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి కృంగిపోవడంతో 15 రోజులుగా మెదక్ నుండి సిద్దిపేటకు రాకపోకలు అంతరాయం ఏర్పడడంతో తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభించగా ఎస్సై రాజేష్ శనివారం రోడ్డు పనులను పర్యవేక్షించారు.తాత్కాలిక రోడ్డు పనుల విషయంలో పైపులు వేసి వాటిపై స్లాబ్ వేయడం జరిగిందని,స్లాబ్ క్యూరింగ్ కోసం మరో రెండు రోజులు పడుతుందని, రెండు రోజులలో రామాయంపేట నుండి సిద్దిపేటకు రాకపోకలు పునరుద్ధరిస్తామన్నారు.ఇట్టి విషయంలో వాహనదారులు ప్రజలు గమనించాలన్నారు.మరో రెండు రోజులు ప్రత్యామ్నాయంగా వేరే మార్గం గుండా రాయిలాపూర్ లేదా చల్మెడ గ్రామాల మీదుగా వెళ్లాలని ప్రయాణికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ రాబర్ట్,మాజీ ఎంపీపీ బీజ్జాసంపత్,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులకు,రాజకీయ నాయకులకు చిత్త శుద్ధి ఉంటె గత 50 సం.లుగా కబ్జాకు గురైన స్థలాలు వెలికి తీసి కాపాడాలి..

సంతోష్ సింగ్ లోధా..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్13 (సూర్యరేఖ)**కార్వాన్ నియోజకవర్గం కార్వాన్ డివిజన్ లోని రాంసింగ్ పురా గిర్కపల్లిలో ప్రాంతంలో న్యాయస్థానం పరిధిలో ఉండి స్టేటస్కో కొనసాగుతున్న స్థలంలో కొంతమంది కబ్జాలోకి తీసుకునే క్రమంలో భాగంగా ఈ షెడ్డును నిర్మించారు.గతంలో కూడా పెద్ద మొత్తంలో అన్నపూర్ణ ఆలయానికి చెందిన దేవాదాయ శాఖ స్థలం కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిందని సిటీ సివిల్ కోర్ట్ పారా లీగల్ వలంటీర్ సంతోష్ సింగ్ లోధా ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సంతోష్ సింగ్ మాట్లాడుతూ...రాంసింగ్ పురా గిర్కపల్లిలో ప్రాంతంలో తాజాగా మరికొంత స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకునేందుకు కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు స్థానికంగా రాజకీయ పలు కుబడి ఉన్న కొందరు నాయకుల అండదండలతో ఆలయ స్థలాన్ని కబ్జా చేసేందుకు రాత్రికి రాత్రి షెడ్డును నిర్మించారని సంతోష్ సింగ్ లోధా ఆగ్రహం వ్యక్తం చేసారు.కార్వాన్ నియోజకవర్గంలో రాజకీయ పలుకుబడి తోరాజకీయ రంగు పులుముకొని ప్రజలను మభ్యపెడుతూ చాలామంది నాయకులు ప్రభుత్వ,దేవాదాయ స్థలాలు కబ్జాచేసి కోటీశ్వరులైన సందర్భాలు ఉన్నాయని, స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. న్యాయస్థానం ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని దేవాదాయ శాఖ అధికారులు హెచ్చరించారించిన,అవి ఆచరణ సాధ్యం కావడం లేదని అయన వాపోతున్నారు.అధికారుల ఉద్యోగాలు ట్రాన్స్ఫర్ కావడమో,నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గడమో,భారీగా ముడుపులు ముట్టడమో జరుగడం వల్ల దేవాదాయ శాఖ,ప్రభుత్వ భూములు కనుమరుగు అయ్యాయని ప్రభుత్వానికి,ప్రభుత్వ అధికారులకు,రాజకీయ నాయకులకు చిత్త శుద్ధి ఉంటె ప్రజా ఉద్యమాలు చేసి,గత 50 సంవత్సరాలుగా కబ్జాకు గురైన స్థలాలు వెలికి తీసి కాపాడాలని ప్రజల పక్షాన సంతోష్ సింగ్ లోధా కోరుతున్నామన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి






**హామీలను నెరవేర్చాలని 584 మండలాలకు బస్సు యాత్ర ప్రారంభించిన ఉద్యమకారుడు నేర్ధం భాస్కర్ గౌడ్..**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్సు యాత్ర..**

**ఉప్పల్,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన 584 మండలాలకు బస్సు యాత్రను శనివారం మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన నేత నేర్ధం భాస్కర్ గౌడ్ జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రాన్ని సాధించిన దిశలో అమరులైన కుటుంబాలకు తెలంగాణ ఉద్యమకారులకు,ఉద్యోగ సంఘాలు,విద్యార్థి సంఘాలు,కుల సంఘాలు తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై ముందు వరుసలో ఉన్న ఉద్యమకారులకు స్వరాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం పెన్షన్ గుర్తింపు కార్డుని ఉద్యమకారులకు ఇస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేర్చి మాట నిలుపుకోవాలన్నారు. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమకారులే రాజకీయంగా రాబోయే స్థానిక ఎలక్షన్లో సర్పంచులు ఎంపీపీలు జడ్పిటిసిలుగా అభ్యర్థులను పెట్టి తెలంగాణ ప్రజల ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు దిలీప్ కుమార్,పల్లి వినయ్ కుమార్ నరేందర్ గౌడ్,విష్ణు,యాదిరెడ్డి దయానంద్, అంజయ్యలతోపాటు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఫ్రీమెగా మెడికల్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి





**అనారోగ్య కారణం ముందుగానే తెలిస్తే,చికిత్సకు సులువు..**

**కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్**

**ఉప్పల్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీమెగా మెడికల్ క్యాంప్,ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ శనివారం ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్లో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీమెగా మెడికల్ క్యాంపు,బ్లడ్ డొనేషన్ క్యాంపుకి మంచి స్పందన వచ్చిందని,వందలాది ప్రజలు ఈ క్యాంపుని సద్వినియోగ పరచుకుంటున్నారని,ఇంత మంచి స్పందన వస్తుందని అనుకోలేదని అన్నారు. ఈ క్యాంపులో కేర్ హాస్పిటల్,స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్,క్లావ్ డెంటల్ హాస్పిటల్,ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్ సంయుక్త నేతృత్వంలో ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఉచిత మెడికల్ క్యాంపులు పేద ప్రజలు నివసించే చిల్కానగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం నిజంగా చాలా అభినందనీయమని చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ విజయ రమేష్,ట్రస్టీ పుష్పారెడ్డి మేనేజర్ రమేష్,లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఇటువంటి మెగా క్యాంపులు చిల్కానగర్ డివిజన్లో రెండు నెలలకు ఒకసారి వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని వారిని విజ్ఞప్తి చేయడం జరిగింది.చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ...ఉచిత మెగా మెడికల్ క్యాంపులో పరీక్షలు నిర్వహించిన ప్రజలకి దీర్ఘకాలిక,పెద్ద సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా వారి ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్లు కూడా చేస్తామని, కార్పొరేటర్ చెప్పిన విధంగా మూడు నెలలకు ఒకసారి చిల్కానగర్ ప్రాంతంలో మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేస్తానని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు.గవర్నమెంట్ స్కూల్ ప్రిమిసెస్ ని మెడికల్ క్యాంపుకి ఉపయోగించుకునే విధంగా ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పాస్టర్ అసోసియేషన్ పెద్దలు గోనె ఫిలిప్, సీనియర్ నాయకులు ఏదుళ్ల కొండల్ రెడ్డి,చేర్యాల శ్రీనివాస్,బలరాం,ముద్దం శ్రీనివాస్ యాదవ్ అబ్బు బాయ్,శ్యామ్,చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ సెలబ్రేషన్స్






**ఉప్పల్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో ఫ్రెషర్స్ పార్టీ శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాలేజీ కరస్పాండెంట్ రెవెరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్, ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి,లు అధ్యాపక వర్గం హాజరయ్యారు.మొదటగా ఫస్ట్ ఇయర్ విద్యార్థులు అందించిన ఆతిథ్యాన్ని సీనియర్లు స్వాగతించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా మిస్టర్ ఫ్రెషర్,మిస్ ఫ్రెషర్ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు.వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను కరస్పాండెంట్,ప్రిన్సిపాల్ అందజేశారు.తరువాత రెవెరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాశ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, క్రమశిక్షణ నిబద్ధత, మరియు విద్యార్థి జీవితంలో ఉన్నతమైన లక్ష్యసాధన ప్రాముఖ్యతను వివరించారు.చివరగా విద్యార్థులు అందించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

సూర్య



# విద్యాశాఖను పూర్తిగా గాలికి వదిలేసిన రేవంత్ ప్రభుత్వం

**ఇప్పటికైనా విద్యాశాఖపై నిద్ర వ్యవస్థను వీడనాడాలి..**

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**

**షాద్ నగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దానిని పూర్తిగా గాలికి వదిలేసిందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ తీవ్రంగా విమర్శించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు.విద్యార్థులు రుణ భారం మోయలేక అర్ధాంతరంగా చదువులు మానేయాల్సిన పరిస్థితి వస్తోంది.పేద,మధ్యతరగతి విద్యార్థులు తమ భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.8,300 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని,తక్షణమే ఈ మొత్తాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు మీద చెలగాటం ఆడే ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించబోమని, రాబోయే రోజుల్లో గట్టి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా విద్యాశాఖపై నిద్ర వ్యవస్థను వీడనాడాలని,విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే,విద్యార్థి ఉద్యమంతో ప్రభుత్వాని



కి గట్టి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. విద్యకు ప్రాధాన్యం ఇవ్వని పాలనను ఏ విద్యార్థి,ఏ తల్లిదండ్రి సహించరని రేవంత్ ప్రభుత్వం





ఇప్పటికైనా నిద్ర వ్యవస్థను వీడి విద్యా రంగాన్ని కాపాడాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.

# శక్తికి,ధైర్యానికి హనుమాన్ నిదర్శనం..

**ప్రజలందరిపై హనుమాన్ ఆశీస్సులు ఉండాలి..**

**దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం..**


**చౌడమ్మగుట్ట శ్రీఆంజనేయ స్వామి పల్లకీ సేవలో పాల్గొన్న విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు**

**షాద్ నగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** శక్తికి ధైర్యానికి హనుమాన్ గొప్ప నిదర్శనమని ప్రజలందరిపై హనుమాన్ ఆశీస్సులు ఉండి శ్రీరామ భక్త హనుమాన్ దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కేశంపేట మాజీ జెడ్పీటీసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కోరారు.షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం మాజీ జెడ్పీటిసి విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. శ్రీఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయరామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణతో మార్మోగింది.



ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ,ప్రమోద్ సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని విజయనగర్ కాలనీకి చెందిన పి.జయమ్మ కరుణాకర్ రెడ్డి దంపతులు దేవాలయాల అభివృద్ధికి రూ.2వేలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్ జి.వసంతరావు, అన్నారం రఘుగౌడ్,గడ్డమీద రమేష్ ముదిరాజ్ శంకర్ గౌడ్,క్యాసెట్ శ్రీనివాస్,సుప్ప నర్సింలు నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య లింగమయ్య శంకరయ్య,వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, యాదగిరి,పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్ గోరియా నాయక్,కొత్త సత్తయ్యగౌడ్, శ్రీనివాస్ రమేష్,రవి,హనుమంత్ రెడ్డి,రవీందర్, నరసింహులు,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యతో నారపల్లి నిజాం షుగర్ కాలనీ వాసుల ఆవేదన





**అవుట్‌లెట్ లేని డ్రైనేజీ నిల్వ నీటితో వ్యాధుల ముప్పు..**

**దుర్వాసన కారణంగా ప్రజలు ఊపిరి తీసుకోవడమే కష్టం..**

**దోమల పెరుగుదల వల్ల డెంగీ,మలేరియా వంటి వ్యాధులు..**

**పాములు,క్రిమికీటకాలు విపరీతంగా ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి..**

**రాత్రిళ్లు ప్రజలు భయాందోళనలో జీవనం..**

**హైదరాబాద్,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** నారపల్లి పరిసరాల్లో ఉన్న నిజాంషుగర్ కాలనీ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.కాలనీలోని రోడ్ నెంబర్ 1,2,3,హరివిల్లు హోమ్స్,బాబానగర్ కాలనీలకు డ్రైనేజీ కనెక్షన్లు ఇచ్చినప్పటికీ అవుట్‌లెట్ ఏర్పాటు చేయకుండా డమ్మీ పైపులు వేశారు.ఈ పైపుల ద్వారా వచ్చే మొత్తం మురుగు నీరు రెండు ఎకరాల ఓపెన్ ప్లాట్‌లో నిల్వవు తోంది. నిల్వ నీటి కారణంగా మురికి వాసనతో ప్రజలు ఊపిరి తీసుకోవడమే కష్టమైపోతోంది.దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వ్యాధుల బారిన పడుతున్నారు. అంతేకాదు పాములు,అనేక రకాల క్రిమికీటకాలు రాకపోకలు చేస్తుండటంతో ప్రజలు రాత్రిళ్లు భయాందోళనలకు గురవుతున్నారు.అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేశాం..!స్థానిక కౌన్సిలర్, మున్సిపాలిటీకి తెలియజేశాం..!కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.డ్రైనేజీ సమస్య వల్ల మాకు జీవనమే కష్టమైపోతోంది" అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ఓపెన్ ప్లాట్‌లో నిల్వ నీటికి శాశ్వత పరిష్కారం చూపించి, సరైన అవుట్‌లెట్ ఏర్పాటు చేయాలి.. లేకపోతే ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. ప్రజల ప్రాథమిక సౌకర్యాల పట్ల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి"అని విన్నవిస్తున్నారు. అనేకసార్లు స్థానిక కౌన్సిలర్,పోచారం మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేశాం..కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు.!ఇక మేము మౌనంగా ఉండం. సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం" అని వాసులు స్పష్టం చేశారు. కాలనీ వాసులు అధికారులను వేడుకుంటూ 'వెంటనే డ్రైనేజీకి సరైన అవుట్‌లెట్ ఏర్పాటు చేసి నిల్వ నీరు తొలగించాలి..మా ఆరోగ్యం,జీవనమే ప్రశ్నార్థకం అవుతోంది" అని విజ్ఞప్తి చేశారు.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీకుందా.?

**ఎమ్మెల్యేను విమర్శించే ముందు నీ గతం గుర్తు తెచ్చుకో..**

**కార్పొరేటర్ గా అభివృద్ధిపై దృష్టి పెట్టు..**

**తోకల శ్రీనివాస్ రెడ్డికి చురకలు అంటించిన కాంగ్రెస్ నాయకులు**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో ప్రజల సమస్యలు పట్టని స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి ఉందా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్,లు అన్నారు.స్థానికంగా ఎన్నో సమస్యలు తిష్ట వేసుకొని ఉన్నా వాటిని పట్టించుకోకుండా రాజేంద్రనగర్ ఎమ్మెల్యేను విమర్శించడమే పనిగా పెట్టుకున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి చిల్లర రాజకీయాలతో తోకల శ్రీనివాస్ రెడ్డి మనుగడ సాగించడం కష్టసాధ్యమని తోకల శ్రీనివాస్ రెడ్డిని విమర్శించారు.డివిజన్ సమస్యలు గాలికి వదిలేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సమస్యలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలు చేయడం పనిగా పెట్టుకున్నారన్నారు.స్థానిక ప్రజలు రెండు పర్యాయాలు కార్పోరేటర్ గా ప్రజలు నమ్మితే ఇప్పటికి ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు.ప్రతినిత్యం ఎమ్మెల్యేపై ఏదో ఒక ఆరోపణ చేస్తూ,తన తప్పులు కప్పిపుచ్చుకుంటున్నారన్నారు.ఒకరిపై ఆరోపణ చేసే ముందు తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు ఒరగబెట్టిందేంటో చెప్పాలన్నారు. డివిజన్లో సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే కార్పొరేటర్ మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముందు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కార్పొరేటర్ కు చురకలు అంటించారు. డివిజన్లో రోడ్లు,డ్రైనేజీ,మంచినీటి సమస్య విద్యుత్ సమస్య,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలతో ప్రజలు నరకయాత్రన అనుభవిస్తున్నారని,ముందు సమస్యలు పరిష్కరించాలని హితువు పలికారు.అభివృద్ధిని గాలికి వదిలేసి,నీ సొంత స్వలాభాల కోసం పాటుపడుతున్న తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదని ఆరోపించారు. ఇంకోసారి ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణ చేస్తే చూస్తూ ఊరుకోమని పరోక్షంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఘట్టయ్య,బాస శ్రీను లక్ష్మారెడ్డి,అనిల్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో ఉచిత వైద్య శిబిరం..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్**





**ఉప్పల్,సెప్టెంబర్ 13 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో సీనియర్ సిటిజన్స్,మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సోషల్ జస్టిస్,గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అండ్ డిసబిలిటీ ఆఫ్ పర్సన్స్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్త సౌజన్యంతో డా.షిఫా,నర్స్ శాంతి నేతృత్వంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 100కుపైగా సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమము గత మూడు సంవత్సరాల నుంచి అన్నపూర్ణ కాలనీలో నిర్వహిస్తున్నారు.ముఖ్య అతిథులుగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి,స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పిఎస్ఎన్ చౌదరిలు పాల్గొన్నారుఈ కార్యక్రమం సుజువుగా కొనసాగాలని కాలనీ ప్రెసిడెంట్ డా.కటర్ల శేఖర్,బాబు కోరారు.

## ఈవ్ టీజింగ్,కు పాల్పడిన పోకిరీలను అదుపులోకి తీసుకున్న షీటీమ్..

**జిల్లా షీటీం ఇన్చార్జి ఎస్సై ఉషారాణి**



**మంచిర్యాల,సెప్టెంబర్13 (సూర్యరేఖ)**మంచిర్యాల రాముని చెరువు ఉద్యానవనం వద్ద అల్లరిచేస్తూ,ఈవ్ టీజింగ్ కి పాల్పడుతున్న పోకిరీలను అదుపులోకి తీసుకున్నట్లు మంచిర్యాల జిల్లా షీటీమ్ ఇన్చార్జి ఎస్సై ఉషారాణి తెలిపారు. గత కొంతకాలంగా పలువురు బాలురు ఉద్యానవనం వద్ద విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం అందడంతో నిఘా ఏర్పాటు చేశామన్నారు.శనివారం బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని షీటీమ్ కార్యాలయానికి తరలించామని తెలిపారు.తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మిరాలం కేబుల్ బ్రిడ్జ్,ఐకానిక్ పార్క్ ఏర్పాటుకు భూములు ఇవ్వం





**పార్క్ నిర్మాణానికి జూపార్క్ లోని ప్రభుత్వ స్థలాన్ని వాడుకోవాలి..**
**తమ ప్లాట్,లను కాపాడుకునేందుకు న్యాయపోరాటం చేస్తాం..**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** తమ జీవితాలను దారబోసి కష్టపడి కొని ఇల్లు నిర్మించుకున్న స్థలాలలో మిరాలం ట్యాంక్ కేబుల్ బ్రిడ్జ్,కు అనుసంధానంగా నిర్మించనున్న ఐకానిక్ పార్క్ ఏర్పాటు చేస్తామంటే ఊరుకునేది లేదని,ప్రాణాలు పోయినా స్థలాలు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి శివరాంపల్లి బిల్డింగ్ అండ్ ల్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఐకానిక్ పార్క్ ప్రాజెక్ట్ కోసం తమ స్థలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడన్ని విరమించుకోవాలని బిల్డింగ్ అండ్ ల్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.శనివారం న్యూడీసెంట్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసి యేషన్ ప్రతినిధుల బృందం మాట్లాడారు.. మీరాలం చెరువుపై తీగల వంతేన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందన్నారు. మిరాలం ట్యాంక్ పై తీగల వంతెనను చింతల్ మెట్ నుంచి బెంగళూరు- హైదరాబాద్ జాతీయ రహదారికి కనెక్ట్ చేస్తూ బ్రిడ్జిను 430 కోట్లతో నిర్మిస్తున్నారని తెలిపారు. బ్రిడ్జ్,కు అనుసంధానంగా 4 ఐకానిక్ పార్క్ నిర్మాణాల కొరకు 55 ఎకరాల ప్రైవేట్ స్థలాన్ని నష్ట పరిహారం చెల్లించి స్వాధీనం చేసుకు నేందుకు ప్రభుత్వం సర్వే జరుపుతుందన్నారు. 55 ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే దాదాపు 2000లకు పైగా కుటుంబాలు రోడ్డుపై పడతాయన్నారు.గత 25 సంవత్సరాలుగా అన్ని శాఖల అనుమతులతో ఇళ్లను నిర్మించుకొని ఉంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఐకానిక్ పార్క్ పేరుతో తమ భూములను లాక్కునేందుకు ప్రయత్నిస్తుందన్నారు.పార్క్ స్థలం కోసం జూపార్కులో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తీసుకుంటే ప్రజలు నష్టపోకుండా ఉంటారని వెల్లడించారు. ప్రజలు తమ ఇళ్ళను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సర్వేల పేరుతో తమ పొలాల్లోకి వస్తే ఊరుకోమని హెచ్చరించారు.పార్క్ నిర్మాణాన్ని పున పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.తమ ప్లాట్,లను కాపాడుకునేందుకు న్యాయపోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ హిదాతుల్లా ఖాన్,అయూబ్ ఖాన్, జావేద్,కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

**రూపాయి రూపాయి కూడాపెట్టి ఇల్లు నిర్మించుకున్నాం ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలి..**

గత 30 సంవత్సరాల నుంచి రూపాయి రూపాయి కూడా పెట్టి స్థలలను కొనుగోలు చేశామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.అన్ని శాఖల అనుమతులతో ఇల్లు నిర్మించుకున్నామని,రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా తమ ఇళ్ళను కూల్చివేసి పార్క్,ను నిర్మించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణానికి తాము వ్యతిరేకులను కాదని,కేవలం ఐకానిక్ పార్క్ నిర్మాణానికి మాత్రమే తాము వ్యతిరేకిన్నట్లు తెలిపారు.పార్క్ నిర్మాణానికి ప్రైవేటు భూములు కాకుండా ప్రభుత్వ భూములలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

# మహిళ రక్షణ -మా ప్రధాన లక్ష్యం

**జోన్ పరిధిలో ఈ సంవత్సరం ఆగస్టు వరకు 81 పోకిరీలను పట్టుకున్న షీటీమ్స్**
**మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్**



**మంచిర్యాల,సెప్టెంబర్13(సూర్యరేఖ)** మహిళల రక్షణనే తమ ప్రధాన లక్ష్యమని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ అన్నారు.శనివారం డీసీపీ కార్యాలయంలో షిటీంతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్బంగా భాస్కర్ మాట్లాడుతూ... మంచిర్యాల షీటీమ్స్ కి అందిన ఫిర్యాదులలో మొత్తం అందిన ఫిర్యాదులు -114 వాటిలో క్రిమినల్ కేసులు-18,పెట్టి కేసులు-07,89 కౌన్సెలింగ్,వార్నింగ్ ఇచ్చినట్టు తెలిపారు.బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ మీకు అండగా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించాలని అన్నారు.ఈవ్ టీజర్,లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలిపారు.స్కూళ్లు,కళాశాలలు,జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మహిళా,యువతలో ఉండే హాస్టల్స్,ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా,సెక్యూరిటీ గార్డ్,ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలి అన్నారు. హాస్టల్ లో పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి అన్నారు.భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం కౌన్సిలింగ్,అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు అండగా పోలీస్ ఉందనె మనోధైర్యాన్ని కల్పించాలి సూచించారు.భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్,మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికలకు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలి అన్నారు.పిల్లల పోర్న్ వీడియోలు, అత్యాచారం సామూహిక అత్యాచారం వీడియోలు అప్‌లోడ్ చేయడం,షేర్ చేయడం,డౌన్‌లోడ్ చేయకూడదని సూచించారు.దీనిని ఐటీ యాక్ట్ లోని సెక్షన్ 67బీ కింద నేరంగా పరిగణిస్తారు అని తెలిపారు. పిల్లలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి వీడియోలు ప్రదర్శించడం లేదా సర్క్యులేట్ చేయడం నేరమని,ఈ సెక్షన్ చెబుతోందని వెల్లడించారు.పోక్సో చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం పిల్లలకు సంబంధించి అశ్లీల వీడియోలను స్టోర్ చేయడం లేదా కలిగి ఉండటం నేరం అని తెలిపారు.ఈ చట్టాల ప్రకారం నేరం రుజువైతే జైలు శిక్ష కానీ జరిమానా,లేని పక్షంలో జైలు శిక్ష జరిమానా కలిపి విధించే అవకాశం ఉందని అన్నారు. చిన్నారులకు సంబంధించి పోర్న్,రేప్, సామూహిక అత్యాచారాల వీడియోలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం,డౌన్‌లోడ్ చేయడం,గూగుల్ డ్రైవ్‌లో స్టోర్ చేస్తే,వెంటనే మెయిల్ ఐడీ,ఐపీ అడ్రస్ గుర్తించేలా నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీమెక్) వద్ద వ్యవస్థ ఉందన్నారు.ఇది డార్క్,డీప్ వెబ్ తో పాటు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేస్తుంటుంది అన్నారు.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని సమాజంలో మహిళలు,బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని అన్నారు. అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప,అధైర్య పడవద్దు అని తెలిపారు మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీటీమ్స్,రామగుండం షిటీం వాట్సాప్ నెంబర్ 6303923700 ద్వారా,మంచిర్యాల షిటీం 8712659385 నెంబర్,100 నెంబర్ కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ మంచిర్యాల జోన్ షీటీం ఇన్చార్జి మహిళా ఎస్సై ఉషారాణి, హైమ,భరోసా సెంటర్ సిబ్బంది,షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో గంగపుత్ర సంఘంలో ఉచిత ఆరోగ్య శిభిరం..



**గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 13 (సూర్యరేఖ)** మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం ఉ.10 గం.నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కార్వాన్ సబ్జిమండి గంగపుత్ర సంఘంలో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహిస్తున్నారు. నిష్ణాతులైన మైత్రి హాస్పిటల్ డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత ఆరోగ్య శిభిరంలో బీపీ,షుగర్,ఈసీజీ పరీక్షలు నిర్వహింపబడుతాయని గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ తెలిపారు.ఉచిత డాక్టర్ ల కన్సల్టెషన్ లో సూచనలు,సలహాల మేరకు ఉచిత మెడిసిన్ (మందులు) అందించడం జరుగుతోందని,గంగపుత్ర సంఘం సభ్యులు,మహిళా సోదరీమణులు,గంగపుత్ర బంధుమిత్రులు సబ్జిమండి కార్వాన్, జియాగూడ తదితర ప్రాంత బస్తీ వాసులు ఉచిత ఆరోగ్య శిభిరంకు విచ్చేసి,ఉచిత పరీక్షలు జరిపించుకొని,ఉచితం మందులు తీసుకోని,ఉచిత ఆరోగ్య శిభిరం సద్వినియోగం చేసుకొవాలని దోర్తుల శ్రీనివాస్ కోరారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం..

**పేదలు సీఎం రిలీఫ్ ఫండ్,లను సద్వినియోగించుకోవాలి..**
**శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)**పేదలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగించుకోవాలని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ అన్నారు.ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుద్వేల్ బన్సీలాల్ నగర్ కు చెందిన సరోజినీదేవికి రూ.34 వేల చెక్కును ఆమె మన్మునికి పెండ్యాల సాయిమాలిక్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు చెక్కును అందించామన్నారు.అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న పేదలు అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశ్యంతో సీఎం సహాయ నిది ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని పెండ్యాల సాయి మాలిక్ అన్నారు.

## ఆర్మీ జవాను సన్మానించిన గ్రామస్తులు..



**కామారెడ్డి,సెప్టెంబర్13(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామానికి చెందిన గాండ్రా అంజయ్య గత 16 సంవత్సరాల నుండి ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నాడు ఇటీవల విధులు నిర్వహిస్తూ హవల్దారుగా రిటైర్మెంట్ అయిన సందర్భంగా పోసానిపేట గ్రామ మున్నూరు కాపు సదర్ సంఘం ఆధ్వర్యంలో సదర్ సంఘం అధ్యక్షులు గాండ్ర నర్సింలు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి పోచయ్య కోశాధికారి తంకర్ లింగం,గ్రామ పెద్దలు బలగం వెంకట్రాములు,తంకరి రవి, గంగారాజం బండి నరేష్,చిందం వసంత్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ ను కలిసిన మందమర్రి జిఎం రాధాకృష్ణ..



**మందమర్రి,సెప్టెంబర్13,(సూర్యరేఖ)** చెన్నూర్ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని మంచిర్యాల క్యాంపు కార్యాలయంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రితో సమావేశమైన జిఎం ఎన్.రాధాకృష్ణ సింగరేణి ఏరియాలో నెలకొన్న స్థితి గతులను మంత్రి వివేక్ వెంకటస్వామికి వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరికలు..

**కామారెడ్డి,సెప్టెంబర్13(సూర్యరేఖ)**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని రాజాపూర్ గ్రామంలో కాంగ్రెస్ వార్డు మెంబర్లు గొట్టం సంజవ్, మేత్రి శోభా గంగాధర్,చాకలి రాములు,గొట్టం గంగారం విట్టల్ హనుమాన్లు మేత్రి రామవ్వ,నేరేడు దామోదర్ సాకలి హనుమాన్లు బాలకిష్టయ్య లక్ష్మి, తదితరులు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరారు.వారిని జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబి పటేల్ బిజెపి పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార, బిజెపి బిచ్కుంద మండల పార్టీ అధ్యక్షులు శెట్పలి విష్ణు,రాజాపూర్ బూత్ అధ్యక్షులు చంద్రపాల్, జనరల్ సెక్రెటరీ జాదవ్ పందరి,ముత్యం పిరాజీ, మాజీ మండలాధ్యక్షులు కిష్టారెడ్డి,మల్లికార్జున్ దేశాయ్,తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ హ్యూమన్ రైట్స్,సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం





**కాసాల హితిక్ష జన్మదిన వేడుకలు..**

**హాజరైన నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుక్క డానియల్,సర్వేందర్,సగ్గు వేణుమాధవ్,కొమ్ము వెంకన్న బాబు.**

**షాద్ నగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ చైర్మన్ కాసాల నాగరాజ్ సభ్యుల ఆధ్వర్యంలో కాసాల హితిక్ష జన్మదిన వేడుకలను టి.ఓ.సి.బేకరీ హాల్ లో నేషనల్ హ్యూమన్ రైట్స్,సోషల్ జస్టిస్ ఘనంగా నిర్వహించారు.జన్మదినం సందర్భంగా దాదాపు 200 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం ఇందులో భాగంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు సోషల్ జస్టిస్ తెలంగాణ చైర్మన్ కాసాల నాగరాజ్ ఆధ్వర్యంలో సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.సభ్యత్వ నమోదు చేసిన సభ్యులకు ఐడి కార్డులతో పాటు పత్రాలను అందజేశారు. హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా బాలమణి పదోన్నతి కల్పించారు.అలాగే గద్దె రమేష్,ను తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సోషల్ సర్వీస్ సభ్యులుగా నియమించారు.ఈ సందర్భంగా చైర్మన్ కాసాల నాగరాజ్ మాట్లాడుతూ...కష్టపడి పని చేసే సభ్యులకు కచ్చితంగా గుర్తింపు ఉంటుందని,పని చేసే సభ్యులకు పదవులు వెతుక్కుంటూ వస్తాయని అన్నారు.మానవ హక్కుల సంఘం తరపున పనిచేసే మనమందరం ఒకటే గుర్తుంచుకోవాలని సూచించారు.మన ముందు ఎలాంటి అన్యాయం జరిగిన పేదవాడు ఎక్కడ అన్యాయానికి గురైన వారికి అన్యాయం చేసే వారు వ్యవస్థలో ఎంత పెద్ద వారైనా నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు సోషల్ జస్టిస్ కమిషన్ వారికి అండగా ఉంటుందని,అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి బాసటగా నిలుస్తామని అన్నారు. పుట్టినరోజులు జరిగిన పది మందిని ఆదుకొని అలాగే పదిమందికి అన్నం పెట్టి ఆదర్శంగా నిలుస్తారని ప్రతి పుట్టినరోజు వేడుకల్లో డబ్బులు వృధా చేయకుండా ఇలా పేదవారికి అన్నం పెట్టి వారి ఆకలిని తీర్చిన కాసాల నాగరాజ్ కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. పుట్టినరోజు జరుపుకున్న కాసాల హితిక్షను మానవ హక్కుల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ సుక్క డానియల్,నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రెసిడెంట్ సర్వేందర్,నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్,లు యాదవ రెడ్డి,అశోక్ ముదిరాజ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ హైదరాబాద్ ప్రెసిడెంట్ గంది మాధవి,వైస్ ప్రెసిడెంట్ కళాపురి గోమతి,హైదరాబాద్ జనరల్ సెక్రటరీ వాసంతి,కంటోన్మెంట్ జనరల్ సెక్రటరీ సబితా,హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ సురేఖ పలువురు సభ్యులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎలోహిమ్ గాస్పెల్ చర్చి 29వ వార్షికోత్సవాలు







**బైబిల్ సందేశాలను అందచేసిన జేసీబీఎన్ మినిస్ట్రీస్,కు చెందిన రెవరెండ్ జాన్సన్ సామ్యూల్..**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** మైలార్ దేవుపల్లి డివిజన్ దుర్గానగర్ లో గల ఎలోహిమ్ గాస్పెల్ చర్చి 29వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్.సునీల్ సామ్యూల్,సిస్టర్ కస్తూరి ప్రసన్న,ల అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలలో జేసీబీఎన్ మినిస్ట్రీస్,కు చెందిన రెవరెండ్ కె.జాన్సన్ సామ్యూల్ బైబిల్ సందేశాలను అందజేశారు. దేవుడు ఎలోహిమ్ గాస్పెల్ చర్చిని రాబోయే రోజులలో గొప్పగా దీవిస్తాడని అందుకోసం సంఘ సభ్యులు కలసి ఐక్యంగా ప్రార్థన చేయాలన్నారు. దేవుని కోసం ఆయన సంఘం కోసం కష్టపడి పనిచేయాలన్నారు.29 సంవత్సరాల క్రితం దేవుడు ఏ ఉద్దేశ్యంతో దుర్గానగర్ లో ఎలోహిమ్ చర్చిని స్థాపించారో. అ ఉద్దేశ్యాన్ని నెరవేరుస్తాడన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం ఏలోహింకాలనీగా అభివృద్ధి చెందుతుంద న్నారు.వచ్చే సంవత్సరం చర్చ్ 30వ వార్షికోత్సవం వేడుకలను పై అంతస్తులో చేసుకుంటార న్నారు. రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ కె.సుందర్‌పాల్ మాట్లాడుతూ...దుర్గానగర్‌లోని ఎలోహిమ్ గాస్పెల్ చర్చి పాస్టర్ గా పనిచేస్తున్న రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ కుటుంబం మొత్తం దేవుని సేవలో ఉన్నారని,వారికి సంఘ సభ్యులు అండగా ఉండాల్సిన అవసరం ఉంద న్నారు.సంఘ కాపరి రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ మాట్లాడుతూ...29 సంవత్సరాలుగా సంఘ పెద్దలు విశ్వాసుల సహకారంతో చర్చి నడపడం జరుగుతుంద న్నారు. రాబోయే రోజులలో మరింత విశ్వాసంతో దేవుని సేవచేయడానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటివరకు 307 మందికి ఎలోహిమ్ చర్చి ఆధ్వర్యంలో బాప్తిస్మాలు ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం కేక్ కట్ చేశారు. బైబిల్ సందేశాలను అందజేసిన రెవరెండ్ కె.జాన్సన్ సామ్యూల్‌తో పాటు పాస్టర్లను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్లు బట్టు శ్రీకాంత్,పాస్టర్ ప్రణీత్ బాబు,సిస్టర్ లీనా కుమారి,సిస్టర్ స్పందన సిస్టర్ లిల్లిగ్రేస్,సిస్టర్ బట్టు ప్రవీణ,సిస్టర్ సుమతీ బ్రదర్ ఎస్.యేసు బ్రదర్ ఎం.సింహా చలం బ్రదర్ రాజేష్,బ్రదర్ ఎస్.భాస్కర్, బ్రదర్ విక్టర్,బ్రదర్ ఇమ్మానుయేల్ బ్రదర్ డానియల్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో గంగపుత్ర సంఘంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 13 (సూర్యరేఖ)** మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం ఉ.10 గం.నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కార్వాన్ సబ్జిమండి గంగపుత్ర సంఘంలో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహిస్తున్నారు.నిష్ణాతులైన మైత్రి హాస్పిటల్ డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత ఆరోగ్య శిభిరంలో బీపీ,షుగర్,ఈసీజీ పరీక్షలు నిర్వహింపబడుతాయని గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ తెలిపారు.ఉచిత డాక్టర్ ల కన్సల్టెషన్ లో సూచనలు,సలహాల మేరకు ఉచిత మెడిసిన్ (మందులు) అందించడం జరుగుతోందని,గంగపుత్ర సంఘం సభ్యులు మహిళా సోదరీమణులు గంగపుత్ర బంధుమిత్రులు సబ్జిమండి కార్వాన్, జియాగూడ తదితర ప్రాంత బస్తీ వాసులు ఉచిత ఆరోగ్య శిభిరంకు విచ్చేసి,ఉచిత పరీక్షలు జరిపించుకొని ఉచితం మందులు తీసుకోని ఉచిత ఆరోగ్య శిభిరం సద్వినియోగం చేసుకొవాలని దోర్తుల శ్రీనివాస్ కోరారు.

## బడుగు బలహీన ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..




**కామారెడ్డి,సెప్టెంబర్13(సూర్యరేఖ)** బడుగు బలహీన ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఇలా చేయమని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు.6 గ్యారంటీలను అమలు చేస్తూ జవాబు దారితనంతో ముందుకు వెళున్నామని ఆమె అన్నారు.తీవ్ర వర్షాల కారణంగా కామారెడ్డి బీసీ బహిరంగ సభ వాయిదా వేశామని,ఆసభ మళ్ళీ త్వరలో ఏర్పాటు చేస్తామని ఆ తేదీ మళ్లీ ప్రకటిస్తామని ఆమె అన్నారు.భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం లక్షల కోట్లలో అప్పులు చేసిందని,గత ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి పార్టీ అని ఎద్దేవా చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని ఆమె అన్నారు.

## అపార్ట్ మెంట్ పై నుంచి దూకి సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** అపార్ట్ మెంట్ పై నుండి దూకి సాఫ్ట్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో తెలిపిన వివరాల ప్రకారం హైదర్ గూడ జనప్రియ అపార్ట్మెంట్ నాలుగో అంతస్తులో మాధవ రెడ్డి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. మాధవరెడ్డి కుమారుడు రోహిత్ (35) టీసిఎస్ లో ఉద్యోగం చేస్తున్నాడు.రోహిత్ కి భార్య అయిదు సంవత్సరాల కూతురు ఉంది.శుక్రవారం సాయంత్రం ఉద్యోగం నుండి వచ్చిన రోహిత్ ఇంట్లోనే ఉన్నాడు.అర్ధరాత్రి 12 గంటల సమయంలో నాల్గవ అంతస్తు నుండి కిందికి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.రోహిత్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోర్జరీ పత్రాలతో ప్లాట్ కబ్జాకు యత్నం..

**ఇద్దరు నిందితుల అరెస్టు**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** ఫోర్జరీ పత్రాలతో నకిలీ ఓనర్ ను సృష్టించి ప్లాట్ ను కబ్జా చేయడానికి యత్నించిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో వెల్లడించారు.తెలిపిన వివరాల ప్రకారం..పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ గ్రామం సర్వేనెంబర్ 95 లో 257 చదరపు గజాల విస్తీర్ణంలో ప్లాట్ నెంబర్ 520 ను ఆయేషా సుల్తానా కొనుగోలు చేసింది. అక్టోబర్ 10 2019లో ఆయేషా సుల్తానా మరణించింది.ప్లాట్ కబ్జాకు గురవుతుందని మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం ములుగులో సూపరిండెంట్ గా పనిచేస్తున్న నవీదుల్ హఫీజ్ (53)కు ఆ ప్లాట్ పై కన్ను పడింది.సుల్తానా పేరుతో ఉన్న మరో మహిళను అసలు యజమానిగా రిజిస్టర్ ను నమ్మించి ఉబైద్ బిన్ మొహమ్మద్(51) కు రూ.28.26 లక్షలకు ఏజిపి ఏడాక్యుమెంట్ నెంబర్ 1045/2023 చేశారు.తిరిగి ఆప్లాట్ ను వారం రోజుల లోపే అదే మొత్తానికి నవీదుల్ హఫీజ్ కుటుంబ సభ్యులకు అనుకూలంగా నకిలీ సెల్ డిడ్ 12412/2023 చేశాడు.రెండు లావాదేవీలకు సంబంధించి చెక్ నెంబర్,లను డాక్యుమెంట్లు పొందుపరిచినప్పటికీ నగదుగా మార్చుకోలేదు.నవీదుల్ హఫీజ్ కుటుంబ కుటుంబ సభ్యులు జహంగీర్,ఇతరుల పేరుపై 544/2024 సెల్ డీడ్ చేశారు.ప్రస్తుతం ఆప్లాట్ లో అనధికార ఫర్నిచర్ షాప్ కొనసాగుతోంది. కేసు దర్యాప్తులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి ప్రశ్నించగా చేసిన నేరాన్ని అంగీకరించారు.ఇద్దరు నిందితులకు 14 రోజుల పాటు రిమాండ్ కు తరలించింది.ఇతర నిధులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.నకిలీ పత్రాలతో భూముల్ని కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# రాజీమార్గమే రాజమార్గం..

సామాన్యుల పాలిట వరం..లోక్ అదాలత్
లోక్ అదాలత్‌లతో అప్పీలులేని పరిష్కారం..
ఇరువర్గాల అంగీకారంతోనే శాశ్వత పరిష్కారాలు..
వేలాది కేసులకు లభిస్తున్న మోక్షం..
లోక్ అదాలత్ విజయవంతం..
జాతీయ లోక్ అదాలత్ లో 2,651 కేసుల పరిష్కారం..
న్యాయమూర్తి రాధిక




**రాజేంద్రనగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు జాతీయ లోక్ అదాలత్‌లు ఉపయోగపడుతాయని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక సూచించారు.శనివారం రాజేంద్రనగర్ లో జాతీయ లోక్అదాలత్ కార్యక్రమాన్ని కోర్టు ఆవరణలో నిర్వహించారు.లోక్ అదాలత్ లో మొత్తం 2,651 కేసులను పరిష్కరించారు. అందులో రాజీపడిన కేసులు193,అడ్మిషన్ కేసులు 414,డంకన్ డ్రైవ్ కేసులు1740,విద్యుత్ చౌర్యం కేసులు173,ఇ-పెట్టి కేసులు 131లను పరిష్కరించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి రాధిక మాట్లాడుతూ... సత్వర న్యాయానికి లోక్ అదాలత్‌లు ఎంతో ఉపయోగపడతాయని న్యాయవాదుల సలహాలు పాటించి న్యాయం పొందాలన్నారు.పరిష్కరించదగిన కేసులను ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉంచకుండా ఇరువర్గాలు పరస్పర అవగాహనతో ముందుకొస్తే లోక్ అదాలత్ ద్వారా కేసులు వెంటనే పరిష్కారం అవుతుందని తెలిపారు.కేసుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులు,పోలీసులు, న్యాయవాదులను ఆమె అభినందించారు.కక్షిదారులు కేసుల నుంచి విముక్తి కావడానికి ఈ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ, 13 వ అదనపు న్యాయమూర్తి నిష్క పాత్రుడు, అదనపు న్యాయమూర్తులు నరేష్ రత్నకుమారి, స్పెషల్ కోర్టు న్యాయమూర్తి శోభ ఏపీపీ ప్రవీణ్ నాయక్, సంగీత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి కార్యదర్శి బందయ్య, లోక్అదాలత్ సభ్యులు వెంకట్ రెడ్డి,సుదర్శన్, ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి సుధాకర్ రెడ్డి, సుజాత, వరప్రసాద్, శ్రీనివాసులు నేశ్వర్ చారి తలారి శ్రీశైలం,కోర్టు సిబ్బంది సత్యనారాయణ రవీందర్, వెంకటరంగారెడ్డి,నరేష్ గౌడ్,సంబంధిత ఠాణాల ఎస్. హెచ్‌ఓలు సిబ్బంది బార్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 15వ తారీకు తాహసిల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి,పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్
ఏకు శంకర్ మాదిగ




**గోదావరిఖని,సెప్టెంబర్15(సూర్యరేఖ)** రామగుండం కార్పొరేషన్ పరిధిలో జనగామ గ్రామంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 15వ తారీకు తాహసిల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని విహెచ్పీఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ నాయకులు నూతి ఉమారాణి రాజేశ్వరీ విహెచ్పిఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం వికలాంగుల ఆసరా పెన్షన్ దారులతో ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ... వికలాంగుల ఆసరా పెన్షన్ దారులకు, పెన్షన్ పెరిగేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పెన్షన్ పెంచేంతవరకు ఎమ్మార్పీ ఎస్,విహెచ్పి ఎస్,ఎంఎస్పి ఆసరా పెన్షన్ ధరలకు అండగా ఉంటుందని తెలిపారు.నూతి ఉమారాణి వికలాంగుల పోరాటంలో ముందుండి ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది.ఉమరాణి చేసిన కార్యక్రమాలు దివ్యాంగుల సమస్యలను ముందుండి తీసుకెళ్లడం జరిగింది.తన ఈ అలుపెరుగని పోరాటం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.ఉమరాణి ఇలాంటి పోరాటాలు కార్యక్రమాలు ఎన్నో చేయాలని తను దివ్యాంగులకి ఆదర్శంగా ఉంటుందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో దివ్యాంగులు వృద్ధులు వితంతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని దేవాదాయ డిప్యూటీ కమిషనర్ ను కలిసిన మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్..



**మేడ్చల్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** ఎల్లంపేట పురపాలక సంఘ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో గల పురాతన శివాలయానికి ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని మేడ్చల్ మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్,గ్రామస్తుడు మామిండ్ల వెంకటేష్,లు దేవాదాయ కమిషనర్ ను లిఖితపూర్వకంగా కోరారు.ఈసందర్భంగా మేడ్చల్ మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్ గ్రామస్తుడు మామిండ్ల వెంకటేష్,లు మాట్లాడుతూ..రావల్ కోల్ గ్రామంలో గల శివాలయానికి ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ గత నెల 18వ తేదీన నగరంలోని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

## సెప్టెంబర్ 17న బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు..

మైలార్ దేవ్ పల్లి-2 డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** ప్రధాని మోడీ జన్మదినం,విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మైలార్ దేవ్ పల్లి-2 డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజు విశ్వకర్మ జయంతి తెలంగాణ విమోచన దినోత్సవం సంబంధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ 17 రక్తదాన శిభిరం,జాతీయ జెండా ఆవిష్కరణ,ప్రథమ ఇంజనీర్ విశ్వకర్మను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు.దీంతో పాటు సెప్టెంబర్ 18 స్వచ్ఛ భారత్ కార్యక్రమం,సెప్టెంబర్ 23 బస్తీ పర్యటన (ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారం కోసం సమావేశం),సెప్టెంబర్ 25 ప్రతి బూత్‌లో ఒక చెట్టునాటే కార్యక్రమం ఉంటుందన్నారు.దీంతో పాటు అక్టోబర్ 2 మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిని స్మరించుకోవడం,సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో అన్ని బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఈ వేడుకలు నిర్వహించబడతాయన్నారు.ఈ కార్యక్ర మంలో ఓబీసీ నాయకులు అడికే రాజు,అడికే మహేందర్,ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మ రాజు నర్సింహా,వెంకట్ రమణ గుప్తా వై.ప్రభాకర్, బల్ల శ్రీనివాస్ యాదవ్,గూడూరి అంజి,కొండల్ రెడ్డి,సకెట్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేసిన ఏకైక ప్రజా నాయకుడు ఆర్.కృష్ణయ్య

కేక్ కట్ చేయించిన అనంతరం జన్మదిన శుభాకాంక్షలు
గోదా అరుణ్ యాదవ్



**మేడ్చల్,సెప్టెంబర్13(సూర్యరేఖ)** పేద విద్యార్థులకు స్కాలర్షిప్ గత దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి అందజేసిన ఏకైక ప్రజా నాయకుడు ఆర్. కృష్ణయ్య అని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదారుణ్ యాదవ్ అన్నారు.శనివారం ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలకు మేడ్చల్ పట్టణంలోని బీసీ రెసిడెన్షియల్ హాస్టల్లో ఉంటూ వివిధ కళాశాలలో చదువుకుంటున్న సుమారు 150 మంది విద్యార్థులతో ఆయన నివాసానికి వెళ్లి శాలువా కప్పి కేక్ కట్ చేయించిన అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గోదా అరుణ్ యాదవ్ మాట్లాడుతూ...పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్,హాస్టల్స్ పెట్టించిన ఘనత ఆర్.కృష్ణయ్యకు దక్కుతుందన్నారు.

## జై భవాని యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించిన కమిటీ సభ్యులు






**అందోల్,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** రాయికోడ్ మండలం హస్నాబాద్ జై భవాని యూత్ ఆధ్వర్యంలో దుర్గభవానిమతని నాగులకట్ట దగ్గర ప్రతి సంవత్సరం అనవయితీగా అమ్మవారికి ప్రతిష్టించి భక్తిశ్రద్దలతో పూజలు చేస్తూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చివరిరోజు అమ్మవారిని ఊరేగింపుగా చిన్న పిల్లల నూత్యాలు యువకులు భక్తి పాటలతో జైభవాని యూత్ సభ్యులు ఘనంగా నిమజ్జనం చేస్తారు. మాజీ సర్పంచ్ హనుమంత్ ఎలాంటి గొడవలు లేకుండా శాంతి యుతంగా జరిగే విధంగా చర్యలు చేపడతారు.భక్తిశ్రద్ధలతో జై భవాని యూత్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడంతో గ్రామ పెద్దలు కలిసికట్టుగా వారికి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భవానిక సభలు పాల్గొన్నారు.

## నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయభాను చీబ్,ను సన్మానించిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్13 (సూర్యరేఖ)** తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సమావేశానికి హాజరైన నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్,ని స్టేట్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ నివాసంలో మర్యాదపూర్వకంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా యూత్ కాంగ్రెస్ అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ ప్రథమ స్థానంలో నిలిచి అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ...నేషనల్ అధ్యక్షులు సూచనల మేరకు యూత్ కాంగ్రెస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## నన్ను గుర్తుపెట్టుకోండి.. మర్చిపోవద్దు.. అనుష్క బాటలోనే మరో హీరోయిన్.. సంచలన నిర్ణయం..

అనుష్క శెట్టి ఇటీవలే సోషల్ మీడియాకు బ్రేక్ తీసుకున్నట్లు వెల్లడించింది. తాజాగా మరో హీరోయిన్ సైతం నెట్టింటికి గుడ్ బై చెప్పేసింది. ఇక నుంచి తాను ఎలాంటి పోస్టులు చేయనని.. అభిప్రాయాలను తన ఖాతాలో పోస్ట్ చేయనని చెప్పింది. ఆమె మరెవరో కాదు.. మలయాళంలో స్టార్ డమ్ సంపాదించుకున్న ఐశ్వర్య లక్ష్మి. దక్షిణాదిలో అనేక చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. గాడ్సే సినిమాతో తెలుగులోనూ పాపులర్ అయ్యింది. థగ్ లైఫ్, మామన్, కింగ్ ఆఫ్ కొత్త, మట్టి కుస్తీ, పొన్నియన్ సెల్వన్ వంటి చిత్రాల్లో నటించింది. ఇప్పుడు సాయి ధరమ్ తేజ్ సరసన సంబరాల ఏటిగట్టు చిత్రంలో నటిస్తుంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాకు దూరంగా ఉండనున్నట్లు వెల్లడించింది. "ప్రస్తుతం నేను ఉంటున్న ఈ సినిమా అనే ఆటలో ఉండేందుకు సోషల్ మీడియా ఎంత అవసరమో నాకు తెలుసు. చిత్ర పరిశ్రమ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. కాలానికి అనుగుణంగా మారడం అవసరమని తెలుసుకున్నాను. అందుకే సోషల్ మీడియా నాకు అనుకూలంగా ఉంటుందని అనుకున్నాను. ఆ నిర్ణయమే అలవాటు పడేలా చేసింది. కానీ ఇది నా పనిని పూర్తిగా డిస్ట్రబ్ చేసింది. నేను చేయాలనుకున్న పనులకు దూరం చేసింది. నాలో దాగి ఉన్న నిజమైన ఆలోచనలను సోషల్ మీడియా దోచుకుంది. నా చిన్న చిన్నఆనందాన్ని కూడా దుఃఖంగా మార్చేసింది. నా భాషను, పదాలను దెబ్బతీసింది. నా ఆనందాలన్నింటినీ తీసివేసింది. సోషల్ మీడియా వల్ల వచ్చిన ఇబ్బందులను ఎదుర్కోనేందుకు చాలా కష్టపడ్డాను. ఇంటర్నెట్ ఊహలకు తగినట్లుగా నేను జీవించలేకపోతున్నాను. ప్రస్తుతం రోజుల్లో ఇన్ స్టా లేని వారిని ప్రజలు మర్చిపోతారని తెలుసు. కానీ నేను ఆ సాహసం చేయడానికి రెడీగా ఉన్నాను. ఇప్పుడు నేను ఇంటర్నెట్ కు దూరంగా ఉంటాను. నా జీవితంలో మరిన్ని బలమైన బంధాల ఏర్పడుతాయని అనుకుంటున్నాను. ఎప్పటిలాగే నన్ను గుర్తుపెట్టుకోండి. మర్చిపోకండి.. ప్రేమతో ఐశ్వర్యలక్ష్మి" అంటూ షేర్ చేసింది.



## సూర్య సినిమాకు రిలీజ్ కష్టాలు

వరస డిజాస్టర్లతో సతమతమవుతున్న సూర్యకు కంగువ, రెట్రో ఇచ్చిన షాకులు మామూలువి కాదు. కమర్షియల్ గా ప్రూవ్ చేసుకున్న ఇద్దరు పెద్ద డైరెక్టర్లతో చేతులు కలిపితే వాళ్లేమో జీవితంలో మర్చిపోలేని ఫ్లాపులు కానుకగా ఇచ్చారు. దెబ్బకు సూర్య మార్కెట్ రిస్కుతో పడిందనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో తను నటించిన కొత్త సినిమా కరుప్పు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఫాంటసీ టచ్ ఉన్న మాస్ సబ్జెక్టుగా అభిమానుల్లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ డేట్ విషయంలో టీమ్ ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచిత్రం. తొలుత 2026 సంక్రాంతి అనుకున్నారు. కానీ జనవరి 9 జన నాయగన్, జనవరి 14 పరాశక్తి వస్తున్నాయి. వీటి మీదున్న హైప్ తో పోలిస్తే కరుప్పు దరిదాపుల్లో కూడా లేదు. పైగా తెలుగు వెర్షన్ కు పోటీగా రాజా సాబ్, మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, రవితేజ 76 అఫీషియల్ గా రేస్ లో ఉన్నాయి. వీటితో పోటీ పడితే కరుప్పు కారు కింద అప్పడంలా నలిగిపోవడం ఖాయం. అందుకే అంత రిస్క్ ఎందుకులే అని భావించి ఏప్రిల్ 14 వైపు చూస్తున్నారని చెన్నై టాక్. అంటే ఇప్పటి నుంచి ఆరు నెలల పైనే సమయం ఉంటుంది. ఇంకో ట్విస్ట్ ఏంటంటే కోరుకున్న రేట్ కి కరుప్పు ఓటిటి డీల్ జరగలేదట. ఇంకో వైపు మన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య చేస్తున్న సినిమా శరవేగంగా పరుగులు పెడుతోంది. నిజానికి దీన్ని సమ్మర్ లో రిలీజ్ చేయాలని సితార సంస్థ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కరుప్పు కనక ఏప్రిల్ కోరుకుంటే అప్పుడు వెంకీ మూవీని దసరా లేదా దీపావళికి వాయిదా వేయాల్సి ఉంటుంది.



## వయసు పెరిగినా తరగని అందం

పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? ఒకప్పుడు తెలుగులో ఆమె తోపు హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. తెలుగులో ఆమె చేసింది తక్కువ సినిమాలే అయినా%ౌ% సహజ నటనతో కట్టిపడేసింది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో రాణించిన ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే సినిమాలకు దూరమయ్యింది. చాలా కాలం తర్వాత ఇప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యింది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంటుంది. తాజాగా బ్లాక్ డ్రెస్ లో గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేసింది. వయసు పెరిగినా ఏమాత్రం తరగని అందంతో కుర్ర హీరోయిన్లకు పోటీగా నిలిచింది. ఇంతకీ ఆమె ఎవరో గుర్తుపట్టారా.. ? ఆ హీరోయిన్ పేరు కనిహా. ఈ పేరు తెలియని ప్రేక్షకులు ఉండరు. అసలు పేరు దివ్య వెంకట సుబ్రహ్మణ్యం. 2002లో దర్శకుడు మణిరత్నం సొంత నిర్మాణ సంస్థ మద్రాస్ టాకీస్ నిర్మించిన ఫైవ్ స్టార్ అనే సినిమాతో తమిళ సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 2003లో తెలుగులో శ్రీకాంత్ హీరోగా నటించిన ఒట్టేసి చెబుతున్న సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాలో అందం, అమాయకత్వం.. అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత రవితేజ నటించిన నా ఆటోగ్రాఫర్ స్వీట్ మెమోరీస్ చిత్రంలో నటించింది. ఈ రెండు సినిమాల తర్వాత తెలుగులో మరో మూవీ చేయలేదు. కానీ తమిళం, మలయాళంలో కలిపి మొత్తం 20చిత్రాల్లో నటించింది.

## సేఫ్ గేమ్ వదిలేస్తున్న సాయిశ్రీనివాస్



హీరోలు కెరీర్ పరంగా మార్కెట్ పెంచుకోవాలన్నా, ఇమేజ్ మారాలన్నా రిస్కులు చేయాలి. రకరకాల జానర్లు టచ్ చేయాలి. అప్పుడే నటనతో పాటు అన్నివిధాలా మెరుగు పడే అవకాశం ఉంటుంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ వరస చూస్తుంటే అదే అనిపిస్తోంది. క్రమంగా తను రొటీన్ కు దూరంగా వెళ్తున్నాడు. గ్యాప్ రావడానికి ముందు వచ్చిన చివరి తెలుగు సినిమా అల్లుడు అదుర్స్ పెద్ద పాఠమే నేర్పించినట్టు ఉంది. అందుకే తమిళంలో కమెడియన్ సూరి హీరోగా చేసిన పాత్రను ఇక్కడ రీమేక్ లో చేయడానికి సిద్ధపడ్డాడు. భైరవం కమర్షియల్ గా పెద్దగా ఆడలేదు కానీ పెర్ఫార్మన్స్ పరంగా దక్కిన మార్కులు ఎక్కువే. తాజాగా కిష్కిందపురితో మరో రిస్క్ చేశాడు. మాములుగా హారర్ జానర్ ని స్టార్ హీరోలు ట్రై చేయరు. చంద్రముఖితో రజనీకాంత్ దాన్ని బ్రేక్ చేసినప్పటికీ మిగిలినవాళ్లు కొనసాగించలేదు. వెంకటేష్ నాగవల్లితో, నాగార్జున రాజుగారి గది 2తో లెక్క తప్పారు కానీ సరిగా వాడుకుంటే దెయ్యాల కథలు కాసులు కురిపిస్తాయి. లారెన్స్ ఇంత పెద్ద స్థాయికి రావడానికి కారణం ముని సిరీసే. అందుకే సాయిశ్రీనివాస్ ఇమేజ్ లెక్కలు, మార్కెట్ వగైరాలు చూసుకోకుండా దెయ్యాల స్టోరీకి ఎస్ చెప్పాడు. సెకండాఫ్ లో విలన్ కే ఎక్కువ ఎడ్జ్ ఉన్నా దర్శకుడు కౌశిక్ మీద నమ్మకంతో అడిగిందల్లా చేసుకుంటూ వెళ్ళాడు. కిష్కిందపురి కమర్షియల్ రేంజ్ ఏంటనేది తేలడానికి ఇంకా టైం పడుతుంది కానీ సాయిశ్రీనివాస్ నెక్స్ట్ లైనప్ కూడా డిఫరెంట్ గానే కనిపిస్తోంది.

## నా కుటుంబాన్ని నిలబెట్టారు, నాలో భయాన్ని చంపేశారు: మనోజ్ భావోద్వేగం



విజువల్ వండర్‌గా తెరకెక్కిన మిరాయ్ సినిమాకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తోంది. థియేటర్లు జనాలతో కిక్కిరిసిపోతున్నాయి. సెప్టెంబర్ 12న రిలీజైన ఈ మూవీ తొలి రోజు రూ.27.20 కోట్లు రాబట్టిందని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. తేజ సజ్జ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీలో మంచు మనోజ్ విలన్‌గా నటించాడు. శనివారం (సెప్టెంబర్ 13) ఈ సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఇలాంటి సక్సెస్ మీట్‌లో పాల్గొని చాలాకాలమైందంటూ మనోజ్ భావోద్వేగానికి లోనయ్యాడు. సక్సెస్ వేదికపై నిలబడ్డందుకు సంతోషంగా ఉంది. దాదాపు 10-12 ఏళ్ల తర్వాత నా ఫోన్ మోగుతోంది. అందరూ సినిమాల మీద సినిమాలు తీస్తున్నారు. కానీ, నాకు చాలాకాలమైంది. నిన్నటినుంచి అందరూ ఫోన్లు చేసి విషెస్ చెప్తుంటే అంతా కలలాగే ఉంది. దర్శకుడు కార్తీక్ ఏం ఆలోచించుకుని కథ రాసుకున్నారో కానీ నాకోసం ఓ పాత్ర రాసుకుని అడిగారు. అందుకు ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమా నన్ను ఎక్కడికో తీసుకెళ్తుంది అని కార్తీక్ నాకు చెబుతూ ఉండేవాడు. ఆ మాట చాలనుకున్నాను. ఎప్పుడూ ఏదో కొత్తగా ట్రై చేయాలని వెతుకుతూ ఉండేవాడిని. అప్పుడు సోషల్ మీడియాలో.. అన్నా, కమ్‌బ్యాక్ ఎప్పుడు? సినిమా చేయు, నీకు హిట్టు పడాలి, కమ్‌బ్యాక్ ఇవ్వు అని అడుగుతూ ఉండేవారు. వస్తున్నాను తమ్ముడు, ?త్వరలోనే చేస్తాను అనేవాడిని. బయటకు ధైర్యంగా మాట్లాడినా లోపల మాత్రం ఏదో తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు దగ్గరివరకు వచ్చి వెళ్లిపోయాయి. ఒకటనుకుంటే ఇంకోటి జరిగేది.

నా కుటుంబాన్ని నిలబెట్టారు

ఇలాంటి సమయంలో డైరెక్టర్ కార్తీక్, నిర్మాత విశ్వప్రసాద్ నన్ను నమ్మారు. కార్తీక్‌లాంటి దర్శకుడు, టెక్నీషియన్‌ను నా జీవితంలో చూడలేదు. మిమ్మల్ని దగ్గరినుంచి చూసినందుకు సంతోషంగా ఉంది. మీరు నన్నొక్కడినే కాదు, నా కుటుంబాన్ని సైతం నిలబెట్టారు. ఇంతవరకు ఎక్కడా చెప్పలేదు కానీ నాలో ఓ భయం ఉండేది. నేను పెరిగినట్లుగా నా పిల్లల్ని అలా పెంచగలుగుతానా? వాళ్లను బాగా చూసుకోగలుగుతానా? అని రోజూ భయపడేవాడిని. ఆ భయాన్ని మీరు చంపేశారు. నేను గెలవాలని కోరుకున్న ప్రతి ఒక్కరి పాదాలకు నా వందనం అని మనోజ్ భావోద్వేగానికి లోనయ్యాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,